303073

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరము గ్యారంటీ * ఫోన్ 3347 - గ్రామ్స్: TEXMOTOR
నకిలీలనుండి మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ (ఇం) కోయంబత్తూరు

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODDHARAKA K. NAGESWARA RAO
సంపుటం 54, సంచిక 274

యూనికెమ్
ఔషధముల తయారీలో నమ్మకమైన పేరు
UNICHEM QUALITY RELIABILITY
యూనికెమ్ లేబరేటరీస్ లిమిటెడ్,
బొంబాయి - ఘాజియాబాద్.

విజయవాడ, శనివారం 6-1-1968 | THE ANDHRA PATRIKA | MORNING ** | 6 పుటలు : 12 పైసలు

ప్రయోగాత్మక చర్యగానే షేక్ అబ్దుల్లా విడుదల: ప్రధాని ప్రకటన

కాశ్మీర్ పట్ల భారతవైఖరి మారలేదని హామీ: సిక్కిం భూభాగాల ప్రతిపత్తి ఇవ్వజూపినమాట అసత్యం

ప్రభుత్వ పనౌలిక విధానానికి లోబడే సమస్య పరిష్కారానికి వీలున్నట్టు శ్రీమతి గాంధి వివరణ

"పాక్ అధినేత అయూబ్‌తో చర్చలకు ఎల్లప్పుడు సంసిద్ధమే"

కాశ్మీర్ పట్ల భారతప్రభుత్వ విధానంలో ఎట్టిమార్పు లేదని అయితే మౌలిక విధానానికి భంగం లేకుండా సమస్య పరిష్కారానికి అనేక అవకాశాలు కలవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ జరిపిన పత్రికాగోష్ఠిలో పేర్కొన్నారు.

షేక్ అబ్దుల్లా విడుదల 'ప్రయోగాత్మాకమైన చర్య' అని, సంభాషణల స్వభావాన్ని గురించి ముందుగా ఆలోచించ కుండానే షేక్ అబ్దుల్లాను నిన్న తాను కలుసుకున్నానని, నిన్నటి సమావేశంలో తాను అంగీకరించలేనటువంటి కొన్ని విషయాలను అబ్దుల్లా తనతో చెప్పారని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

పాకిస్తాన్‌లో ఇటీవల మొదలైన కొన్ని ప్రక్షోభకర అంశాలు గురించి అబ్దుల్లా ప్రస్తావనలోకి దిగబోయేముందు దేశంలోని ప్రస్తుత పరిస్థితిని శ్రద్ధగా గమనించడం అవసరమని అనే అన్నారు.

కాశ్మీర్‌సమస్య పరిష్కారానికి అనేక అవకాశాలు కనబడి చర్చినా, అవేమిటో అనే విషయం లేదు.

పాకిస్తాన్‌లో స్థానిక పుర్వద్వారాలలో వ్యవహరించాలనే భారత్ కోరుతున్నదని ప్రధాన మంత్రి పునరుద్ఘాటిస్తూ, అయూబ్‌ఖాన్‌ను కలుసుకోవడానికి తాను ఎప్పుడూ వ్యతిరేకించలేదు అన్నారు.

"అయితే సమావేశం ఏర్పాటు కావడానికి అనువైన పరిస్థితి పక్షిస్థంపజబేటట్లు చూడవలసి ఉంది. సమావేశంవల్ల కొంతవరకైన సత్ఫలితాలు రాగలవని నేను భావిస్తే, అయితే సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో గొప్ప తీసుకోవడానికి సరుకు అత్యంతరం లేదు అని ప్రధానమంత్రి వివరించారు.

అయూబ్‌కు తనకు మధ్య జరిగే సమావేశం ద్వారా కొంతవరకైనా సత్ఫలితాలు రాగల అని చెప్పడం కష్టమన్నారు.

పాకిస్తాన్‌నుంచి వస్తున్న కొన్ని ప్రకటనలు పోలిస్తుంటే సరులనా వుంటున్నప్పటికీ, కుప్రభుత్వం తన వైఖరి మార్చుకున్నట్లు నమ్మకం కావడం లేదని అనే అన్నారు.

కాశ్మీర్ పరిస్థితుల్లో వ్యవహరించడంలో తాని లేదా పాకిస్తాన్‌తో వ్యవహరించడంలోగాని తమకు సహకారం లభించడానికి అబ్దుల్లా ముఖ్యమైన వ్యక్తి అని వీరు భావిస్తున్నారా అని ఒక విలేకరి ప్రశ్నించగా 'లేదు' అని శ్రీమతి గాంధి బదులు చెప్పారు.

పార్లమెంటులో ఇటీవల జనసంఘం నాయకులు శ్రీ ఎ. బి. వాజపాయి చట్టవిరుద్ధ కార్యకలాపాల బిల్లుపై హాట్లాడిన సందర్భంలో కాశ్మీరీకు కూడా భూటాన్, సిక్కింలకు మాదిరిగా మరింత హెచ్చుగా స్వయంపాలిత హక్కులు కలిగించమని ప్రతిపాదిస్తూ ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లాకు రహస్యపు లేఖ వ్రాశారని, ఇది నిజమేనా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఈ విషయం నిజం కాదని చెబుతూ, షేక్ అబ్దుల్లా జమ్మూడిలో ప్రసంగం సందర్భంగా అలనాటికి సుభాకాంక్షలు తెలియజేస్తూనే, ఎట్టి లేఖను వ్రాయలేదని స్పష్టం చేశారు.

షేక్ అబ్దుల్లాను ఎందుకు విడుదల చేశారు అని ఒక విలేకరి అడిగారు.

ప్రధానమంత్రి: ప్రయోగాత్మక చర్యగా

(మిగతా 6 వ పేజీలో)

మంత్రివర్గంలో మార్పురాదు

ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 5 : కేంద్ర మంత్రి వర్గానికి నూతనరూపం ఇచ్చే ఆలోచన ఏదీ లేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడ చెప్పారు.

మంత్రివర్గంలో మార్పులు ఏమైనా జరుగనున్నవా? అని పత్రికా విలేకరులడిగినప్పుడు ఒక ప్రశ్నగా, అవి సవ్యంగా ఇలా అన్నారు. మార్పులేవైనా జరుగనున్నట్లు కీలక విషయం పత్రికలు వారి వార్తల ప్రకటనలలో ఏమైనా పుటలే ప్రస్తుతానికి అలాంటివేమీ లేదు.

విదేశీ స్వదేశీ రాయబారుల రాకకు కొత్త వారిని నియమించే ప్రతిపాదన ఏమీలేదని కూడా శ్రీమతిగాంధి చెప్పారు.

శ్రీ నిజలింగప్ప ఎవరి మనిషి ?

న్యూఢిల్లీ, జనవరి 5 : కాంగ్రెస్ పార్టీ నూతనాధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఎవరి మనిషి ? శ్రీ కామరాజుకు చెందినవారా ? లేక ప్రధానమంత్రికి చెందినవారా ?

ఈ సమస్యపై వివాదం తలయెత్తి సందర్భాలే ముఖ్యమైన ప్రశ్నకు సిక్కిస్తిగా సమాధానం చెప్పవలసినదిగా ఒక విలేకరి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని అడిగారు.

శ్రీమతి ఇందిరాగాంధి సమాధానమిస్తూ ఇలా చెప్పారు :

"నిర్దిష్టమైనవి అల్పమైనవి ప్రశ్నలు అప్పుడప్పుడు సమాధానాలు చెప్పడానికి నేను వ్యతిరేకించను. శ్రీ నిజలింగప్ప ఈ పదవిని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజు అనుకోనప్పుడని నేను భావిస్తాను. శ్రీ కామరాజు శ్రీ నిజలింగప్ప గొప్ప మిత్రులు. అయన నాకు కూడా చిన్నతనంనుంచి చాలా సుమ. అందువల్ల ఈ విషయంలో వివాదం తలయెత్తవలసిన అగత్యంలేదు.



బాషాబిల్లు అమలులో ఇబ్బందుల పరిష్కారం

చర్చలకు ప్రధాని ఇందిరాగాంధి సంసిద్ధత

అధికార భాషా బిల్లులోని నిబంధనలను తిరగతోడడంతో నిమిత్తం లేకుండా, బిల్లు వల్ల ఉత్పన్నం కావిలున్న చిక్కులను కనీస స్థాయికి తగ్గించేందుకు 'మనం చర్చలు జరపాలని' ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

పత్రికావిలేకరులు సమావేశంలో మాట్లాడుతూ, అసలు పై విధంగా అన్నారు. విధి నాణికలు పట్టిన అధికారులకు అనుసరించి బిల్లును రూపొందించి ఎం.ఎం.ఇ. నాయకులు శ్రీయుతులు కామరాజు నూనూన్నా మీ అభిప్రాయం ఏమిటని ఒక విలేకరి అడుగగా అవి ఆ విధంగా చెప్పారు.

బిల్లులోని నిబంధనలవల్ల కొన్ని చిక్కులు వస్తాయని, కొందరికైనా భారం ఏర్పడుతుందని కొందరు భావిస్తున్నారు, వారితో చర్చలు జరిపి, ఈ చిక్కులను కనీస స్థాయికి తగ్గించే ప్రయత్నం చేస్తాయంటున్నట్లు తాము భావిస్తున్నామని అవి అన్నారు.

యు.ఎన్.ఐ. వార్తాసంస్థ ఇలా తెలియజేస్తున్నది : అధికార భాషా బిల్లును 'తిరగతోడడం' చిక్కులతోనైనా సరే అని తాము అనుకోవడంలేదని ప్రధాని చెప్పారు.

హిందీ భాషా ప్రాంతాలలో ఒక హిందీయేతర భాషా రాష్ట్ర అధ్యక్షుడన్నారట్టుని నిజానికి ప్రతిపాదనలో విలేకరులు ప్రశ్నించగా మాతృభాష, హిందీ, హిందీ మాతృభాషగాను చేస్తే సందేహ బాలురకు భాష, ఇంగ్లీషు లలో కూడా త్రిభాషా సూత్రానికి తాము అనుకూలురమని అవి అన్నారు.

ఒక విలేకరి తాము హిందీ నేర్చుకోవాలని పదుగురిలో ఉన్నామని, అందువల్ల ఆ ప్రశ్నకు జవాబును ఇంగ్లీషులోకి తర్జుమా చేయమని నిందని కోరగా, 'నేర్చుకోవడానికి ఎవరూ వ్యతిరేకులరు. నేను నిరంతరం నేర్చుకుంటూనే ఉన్నాను అని ప్రధాని ప్రత్యుత్తరమిచ్చారు.

మరింత ప్రశ్నలకు సమాధానంగా భాషా సమస్యను తిరగతోడేటట్టుగా అని అడుగగా, భాషా బిల్లును తిరగతోడడం అయితే అది పెద్ద తలనిరాసు అనుకోవడంలేదని, అలాగే బిల్లు అమలువల్ల కలిగే భావాన్ని తగ్గించవలసి అయితే, అది సాధ్యమేగాక వాంఛనీయమూ, అవసరమూకూడాదని అవి అన్నారు.

ఇంగ్లీషు సమాధానం కొనసాగించడంపై ఒక సంఘం, ఎం.ఎం.ఇ.లు చేసిన నిర్ణయాలను వ్యతిరేకించిన కారణం, ఈ పట్టుకు వైఖరి నీది అనుసంధాన భాషగా ఉండాలోనైనా పరవడంలేదని అవి చెప్పారు.

ఇట్టిదానిని రైళ్లు తగులబెట్టడం జరిగిన తర్వాతనే, 'భాషాలు తగ్గించే సమస్యం పరిశీలనకు ప్రభుత్వం సిద్ధమైందా అని అడగ్గా, ప్రభుత్వం ఉద్దేశ్యం లొంగిపోలేదని అవి జవాబిచ్చారు.

ఒక ప్రాంతంలోని ప్రజలు, మరొక ప్రాంతంవారు ఇబ్బందికి లోనుకాకుండా ఇప్పుడు భాషా బిల్లు ప్రధాన లక్ష్యమని, ఏ ప్రాంతమైనా తనకు ఇబ్బంది ఉన్నదని భావిస్తే, అలా జరగదని పోగు ఇవ్వడం మన కర్తవ్యమని అవి చెప్పారు.

ప్రభుత్వ అమలు విధానాన్ని మరొక్కసారి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు తైకొనడంలేదని ఒక విలేకరి అడగా, వారు అలాంటి చర్యలు తైకొనడం ఖాయమని ప్రధాని అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుని ప్రత్యేక రైలు

కార్యక్రమం వివరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 5:—కాంగ్రెస్ అధ్యక్ష పదవి విరమణ చేసే శ్రీ కామరాజ, ఎన్నికైన ఆ పదవికి ఎన్నికైన శ్రీ నిజలింగప్ప బయలుదేరే ప్రత్యేక రైలు మద్రాసులో 6వ తేదీ ఉదయం బయలుదేరుతుంది.

అది సికింద్రాబాదు రైల్వే స్టేషన్‌కు 7వ తేదీ చేరుకుంటుంది.

ప్రత్యేక రైలు కార్యక్రమం ఇలా ఉంటుంది: శ్రీయుతులు కామరాజ, నిజలింగప్పలు వారితో పాటు వచ్చే కాంగ్రెసు నాయకులు నెల్లూరులో మధ్యాహ్న భోజనం చేస్తారు.

రాత్రి భోజనం విజయవాడలో చేస్తారు. వారు 6 వ తేదీ ఉదయం ఒంగోలులో 15 నిమిషాలు ఆగుతారు.

6వ తేదీ ఉదయం గూడూరు : 12.30 గంటలకు రాక : పోక 12.40 గంటలు.

నెల్లూరు రాక: 1.16 గంటలు, పోక : 2 గంటలు.

కృష్ణానుంచి రాక: 2.45 గంటలు, పోక : 3.22 గంటలు. తిరువి రాక : 4.20. ఒంగోలు రాక: 4.30, పోక 4.45 గం. చీరాల గంటాం రాక: 5.11, పోక: 5.20.

ఒంగోలులో టీ. విరామ రాక 5.30, పోక 5.35, బాపట్ల రాక 6.05 గంటలు, పోక 6.07, నిడుబ్రోలు 6.25 రాక, పోక 6.28, తెనాలి రాక 6.50, పోక 7.55, విజయవాడ రాక 8.30 పోక 9.30.

రాత్రి భోజనం విజయవాడలో. దోర్నకల్లు రాక రాత్రి 12.10, పోక 12.20 ని.ల. నర్సాపూర్ రాక 12.30, పోక 1.15 గం.ల.

సంగారెడ్డి పటాన్ రాక రాత్రి 1.30 గంటలు, పోక రాత్రి 1.43 గంటలు.

వే సముద్రం రాక 2.50, పోక 3.00 గంటలు. పంచవటి రాక 5.40, పోక 5.05 ని.ల., కాచీగూడ రాక 5.35, పోక ఉదయం 7 గంటలు, నిజాం రాక 8.12 గంటలు, పోక 8.20 ని.ల. సికింద్రాబాద్ రాక 10 గంటలు.

హైదరాబాదుకు సాదిక్ ఆలీ రాక

ఏర్పాట్లు తనిఖీ: నిజలింగప్పకు ఘన స్వాగతం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 5:—అఖిల భారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ, కార్యదర్శి శ్రీ మణియన్, నేడు న్యూఢిల్లీ నుంచి ఇక్కడకు విచ్చేశారు.

వారి రాకలో, కాంగ్రెసు మహాసభల్వోన సంఘం కార్యకలాపాలలో మరింత చురుకు దనం కన్పించింది.

శ్రీ సాదిక్ ఆలీ, శ్రీ మన్యన్ సభలు జరిగే లాల్‌బహదూర్ నగరాన్ని, ప్రతినిధుల బసను మంత్రి శ్రీ రామలింగరాజు వెంట వెళ్లి చూపారు.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి, నేడు జంట నగరం పౌరులకు ఒక విజ్ఞప్తిలో, కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నికయిన శ్రీ ఎస్. నిజలింగప్పకు 7వ తేదీ ఉదయం 9.30 గంటలకు, వారు స్పెషల్‌లో సికిందరాబాద్ రైలు స్టేషన్‌కు చేరుకోగానే, అక్కడ ఘన స్వాగతం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

చాలా కాలం తర్వాత రెండోసారిగా నగరంలోని కాంగ్రెసు మహాసభ ఏర్పాటవుతున్నది కాబట్టి రైలు స్టేషన్‌కు ప్రజలు పేల సంఖ్యలో వచ్చి, కాంగ్రెసు అధ్యక్షుడు వూరేగింపుగా వెళ్లే మార్గం ఇరువైపుల బారులు తీర్చి సుస్వాగతం ఇవ్వవలసిందిగా, ఆయన కోరారు.

"71వ కాంగ్రెసు మహాసభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు, దేశమంతటినుంచీ వచ్చిన నాయకులకు, ప్రతినిధులకు ఆంధ్రరాజధానీనగర వాసులు, 7వ తేదీన అఖండ స్వాగత మివ్వవలసిందిగా ప్రార్థిస్తున్నాను. అతిథి మర్యాదకు పెట్టనిది పేరయిన ఆంధ్ర దేశస్థులు, ఈ సందర్భంలో అతిథులకు చక్కని స్వాగతమిచ్చి, మన కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపచేసుకోవాలి. అని ముఖ్యమంత్రి తెలియచేశారు,

ముఖ్యమంత్రి ఇవేళ లాల్‌బహదూర్ నగర్‌లో జరుగుతున్న ఏర్పాట్లన్నీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులతో కలసి చూశారు. అఖిల భారత కాంగ్రెసు కార్యాలయము ఇవేళ సాయంత్రం నుంచీ, లాల్‌బహదూర్ నగర్‌లో పని చేస్తుంది. అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శులు, శ్రీ సాదిక్ ఆలీ, శ్రీ మణియన్, ఇవేళ మధ్యాహ్నం విమానంలో హైదరాబాదుకు వస్తున్నారు. రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు, ప్రచార శాఖామంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ ప్రతినిధుల బసల ఏర్పాట్లు చూసివచ్చారు.

సహకార మంత్రి శ్రీ కె. విజయ భాస్కర రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వెంకట్ సత్యనారాయణరావు, హైదరాబాద్ నగర ఏర్పాట్ల తుది వివరాలను పర్యవేక్షిస్తున్నారు.

మాజీ మంత్రులు మహారాజ రామచంద్ర రెడ్డి, శ్రీ నీలకంఠ రంగారెడ్డి, శ్రీ చల్లపల్లి రాజా, డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ సంజీవయ్య సంస్థ కార్యాలయానికి వచ్చి, ఏర్పాట్లు సమీక్ష అవ్వవ సంఘం చేయు నిర్ణయించింది.

జనవరి 7వ సికింద్రాబాద్ రైలు స్టేషన్ నుంచి బయలుదేరే కాంగ్రెసు అధ్యక్షుని వూరేగింపులో కుల, వర్గ, మత భేదాలు లేకుండా, జంట నగరాల పౌరులు అందరూ పాల్గొని అధ్యక్షునికి ఘనస్వాగతం ఇచ్చి, ఆయన పట్ల ఆదరాభిమానాలు వెల్లడించ వలసిందిగా సిటీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

దేశ నాయకులకు ఘనంగా స్వాగతం ఇచ్చే మర్యాద పూర్వకమైన సాంప్రదాయం హైదరాబాదుకు ఉన్నదని, ఇప్పుడు కాంగ్రెసు మహాసభకు కర్ణాటకకు చెందిన గొప్ప వ్యక్తి అధ్యక్షుడుగా ఎన్నిక అయినారని ఆయనకు సుస్వాగతం అందించే సదవకాశం ఈ నగర పౌరులకు యిప్పుడు కల్గించినదీ ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్ జిల్లా వాసులు 6 వ తేదీ సాయంకాలానికే హైదరాబాద్ వచ్చి, మర్నాడు ఉదయం కాంగ్రెసు అధ్యక్షునికి స్వాగతం యివ్వటంలోను, వూరేంపులోనూ, పాల్గొనవలసిందిగా, శ్రీ ఎస్. చెన్నారెడ్డి, విజ్ఞప్తి చేశారు.

జంట నగరాలలో కార్మికులు, కుటీర పరిశ్రమల సంఘాలవారు, కాంగ్రెసు అధ్యక్షునికి స్వాగతం ఇవ్వటంలోను వూరేంపులోను పాల్గొనవలసిందిగా ఐ. ఎన్. టి. యు. సి. నాయకుడు శ్రీ జి. వెంకటస్వామి జంటనగరాల కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

విషయ నిర్ణయ సభ

టిక్కెట్లు అమ్మకానికి ఆహ్వానసంఘ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 5: లాల్‌బహదూర్ నగర్‌లో జరిగే విషయ నిర్ణయ సంఘ సమావేశానికి ప్రజలందరూ హాజరయ్యేందుకు టిక్కెట్లు అమ్మకానికి ఎ. ఐ. సి. సి. ఆహ్వాన సంఘం నేడు నిర్ణయించింది.

హైద్రాబాదులో ప్రధాని ఎదుట నల్లజండాల ప్రదర్శన

అఖిలపక్ష కారాచరణ సంఘం నిర్ణయం

కాంగ్రెస్ మహాసభలలో పాల్గొనేందుకు యీ నెల 7 వ తేదీన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడికి వచ్చినప్పుడు, జనసంఘ్, స్వతంత్ర పార్టీలు మరియు ప్రజాసంఘాల వారు నల్లజండాల ప్రదర్శన చేస్తారు.

"ఇప్పటి ఒంగోలులో జరిగిన రాజ్యాంగాన్ని భంగం చేసి, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా ప్రధాన మంత్రి పర్యటన నల్లజెండాలను ప్రదర్శించాలని నేడిక్కడ జరిగిన సమావేశపు అఖిల పక్ష కార్యాచరణ సంఘం నిర్ణయించింది.

అర్బన్ కౌంటీ సెంట్రల్, ఆధిక ధరలను, మంచినీటి, విద్యుత్ సరఫరా ఛార్జీల, బస్సు ఛార్జీల పెంపులను, బ్యాషన్ ఫీజు పెంచివేతలకు నిరసనగా యీ పార్టీలు యీ ప్రదర్శన చేయదలచాయి.

ప్రధానమంత్రి 7వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు విమానాశ్రయం నుంచి రోడ్లలో అగపేట్టాలో బస్సులకు వచ్చినప్పుడు ప్రతిపక్షాలు యీ నల్లజెండాల ప్రదర్శన చేస్తాయి.

చార్మినార్, చిక్కడపల్లి, అత్తాపూర్, నిజాం

(మిగతా 6 వ పేజీలో)



పా పనాయకులతో అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశం నిర్వహించు సమయంలో ఏర్పాటుచేస్తున్న ప్రత్యేక సంచిక. ఎడమవైపున కనిపిస్తున్న రాష్ట్ర కేంద్రపాలనలు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, కార్యదర్శి శ్రీ కాంతికోటు సమీపంలోనివి.

తమస్వార్థంకోసం పదినిండు పాణాలుతీసేనరయాప రాక్షసుల గుండెల్లోర్లైళ్ళు పరిగెత్తించి, పాడలగొట్టే
డైరెక్ట్ పాలనక్షిన్స్
అసాధ్యుడు
పూర్ణా పిక్చర్స్
వస్తున్నాడు-జాగ్రత్త!

గమనిక

జనవరి 7 వ తేదీ ఆదివారం పత్రికలో వెలువడే ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం 8 వ తేదీ సోమవారం పత్రికలో ఎక్కువ పేజీలతో, కాంగ్రెస్ మహాసభల వ్యాసాలతో వెలువడుతుంది. ఆదివారం పత్రిక అరు పేజీలతోను పత్రిక వెలువడును. పాఠకులు గమనించగలరు.

జనరల్ మేనేజరు
ఆంధ్రపత్రిక

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
49 సంవత్సరములనుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (రిజిస్టర్డ్) లిమిటెడ్
మదరాసు.17.

ఏలకలూరిపేట మునిసిపాలిటి

టెండరు నోటీసు

22—1—68 తేది సా. 4—00 గంటలవరకు ఈ దిగువ సంతకము చేసినవారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని సీల్డు టెండర్లు ఈ దిగువ సుదహరించిన స్టీలు టాంకులు సప్లయి చేయుటకు తీసుకొనబడును. సదరు టెండర్లు హాజరయిన టెండరు దార్ల సమక్షమున ఆదేరోజున 4—30 గంటలకు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనివేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

(1) 500 గాలన్ల సరిమానముగల దీర్ఘ చతురస్రాకారపు స్టీలు ట్యాంకులువాల్సు ధరావత్తు : రు. 100/—

(సం.) పి. బాలకృష్ణరావు,
సెక్రటరీ.

కావలెను

నెలకురు. 100 నుండి 500 వరకు సంపాదించదలచిన పార్ట్‌టైం వర్కర్లు కావలెను. బెరిలిన్‌స్టర్నింగులు, పాంటు, షూటింగులకు వ్రాయండి. ఉచితంగా పంపెదము. Venus Textile Mills, Ludhiana.

ఏజంట్లు కావలెను

రు.255 నెలకు 3వ్యాండీ, ఆలీవరల్డ్, పోర్టబుల్ "ESKO" బ్రూవ్‌సిస్టర్‌అమ్ముటకు ఏజెంట్లు కావలెను. సెట్టు ఒకటికి కమిషన్ రు. 85. లేక వాయిదాల చెల్లింపు పద్ధతిసరాసరి సెట్టు పంపబడును. ఇంగ్లీషులో దరఖాస్తు చేయండి: Mulkraj Loomba, (H-22), Urdu Bazar, Delhi-6.

దక్షిణ మధ్య రైల్వే

ప్రకటన

సామర్లకోట — వాల్తేరు సెక్షను మీద అనకాపల్లి, కశింకోట స్టేషను మధ్య పద్రానుకు 743.19 కి.మీ. దూరమున గల కశింకోట క్రాసింగ్ పోల్టు 1968 జనవరి 10వ తేది మొదలు ప్రయాణికుల రాకపోకలకు రద్దు చేయబడును.

డివిజనల్ సూపరింటెండెంట్.
విజయవాడ. తేది 3—1—1968.

వేలము అమ్మకము

సుమారు 1450 మెట్రికు టన్నుల పనికి రాని ఉక్కు స్క్రాపును సుమారు 205 మెట్రికు టన్నుల ఉక్కు రైలు కమ్మీలున్ను— విజయవాడ డివిజనల్‌లో రైలు సమీప లభింపగల వానిని — నెల్లూరు రైల్వే స్టేషనులో 11—1—68 తేదీన ఉ. 10 గంటలకున్ను స్క్రాప్ డిపో, తాడేపల్లిలో (విజయవాడ సమీపంలో) 12—1—68 తేదీన ఉ. 10 గంటలకున్ను కంట్రోలింగ్ ఆఫ్ స్టోర్సు, దక్షిణ మధ్య రైల్వేవారి ఉత్తర్వుల ప్రకారము చంద్రమణి & కంపెనీ, మద్రాసు—1 వారికి వేలము వేయబడును. వేలగుంపును అక్కడ నుండి పొందవచ్చును.

తాడిపత్రి మునిసిపాలిటి

టెండరు ప్రకటన

తాడిపత్రి మునిసిపాలిటీలోని శానిటరీ మరియు ఇతర సిబ్బందికి కాళ్లబోళ్లు కొబ్బరి నూనె మరియు బరువుబల్లల టెండరు నిబంధనలకు లోబడి సప్లయి చేయుటకు గాను మునిసిపల్ సెక్రటరీగారిచే 8—1—1968 తేది సాయంత్రము 4 గంటలవరకు సీలువేసి టెండర్లు తీసుకొనబడును.

టెండరు ఫారము మరియు టెండరు నిబంధనలు రు 1—00 మునిసిపల్ ట్రెజరీలోచెల్లించి పొందవచ్చును.

తాడిపత్రి 1—1—68 | ఎ. శ్రీరంగనాయకులు, సెక్రటరీ.

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మద్రాసు

టెండరు నోటీసు

బలూరీ లియారు చెయుటకు ఈ క్రింది అయిటములు సప్లయి చేయుటకై సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. ఛనియాలు (గుండుగింజ) 380 టన్నులు
2. సోవ్ (ఫెనెల్ గింజలు గుండువి.) 9.5 టన్నులు
3. టేబిల్ సాల్ట్ 570 టన్నులు
4. కాకరిన్ 17.1 టన్నులు

టెండర్లు అన్ని అయిటములకు లేక దేనికి ఒక్క అయిటమునకు కొటేషనులు పంపవచ్చును. కొలియాండర్ (ఛనియాలు) మరియు సోవ్‌నకు, వాటిని వెయింగిగాను, పిడి గొట్టిగాని సప్లయి చేయుటకు కూడా కొటేషనులు పంపవచ్చును.

3. టెండరు ఫారములు, స్పెసిఫికేషనులు మరియు షరతులు, నిబంధనలు గల సెట్టును దరఖాస్తుపై ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, 153, హామంటు రోడ్, మద్రాసు—2వారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండర్లు దాఖలు చెయుటకు ఆఖరుగడువు 16—1—68 తేది మ. 3 గంటలు.

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్

టెండరు నోటీసు

"బ్రిడ్‌గేజ్ రైల్వే లైనులకు రాతి కంకర వేయు పనికై" అనుభవముగల కంట్రాక్టర్లనుండి నిర్ణీతఫారములలో సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టువారిచే 2—2—1968 తేదీ మ. 3 గంటలవరకు అందుకొనబడి, అదేరోజు మ. 3—05 గంటలకు టెండరు కమిటి వారిచే, హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

టెండరుఫారములు మరియు స్పెసిఫికేషనులు పగైరా కావలసినవారు టెండరు సెట్టు ఒకటికి రు. 2(రెండు రూపాయలు మాత్రం) వంతున పైనన్నియల్ అక్వౌంట్ & పే అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టుట్రస్టు వారికి చెల్లించి పొందిన లేఖనుగ దరఖాస్తు తోపాటు జతపరచి పంపి, చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టుట్రస్టు వారికుండే పొందవచ్చును.

టెండరుదారు గడచిన మూడు ఏండ్ల లోనూ ఇటువంటి పనులకు రు. 2.00 లక్షలు విలువకు తక్కువకాకుండ చేసినట్లు తగిన బుజువును దరఖాస్తుతోపాటు జతపరచి పంపవలెను. అట్లు జతపరచి పంపని ఏదో టెండరుఫారములు బాధ్యతలేకుండ తిరస్కరింపబడవు.

టెండరుఫారములు పగైరా పోస్టుద్వారా కావలసినవారు ఒక్కొక్క సెట్టుకు రు. 2 (రెండు రూపాయలు మాత్రం) వ్యాల్యూ మరియు పోస్టే ఖర్చులకుగాను అదనముగా చెల్లించవలెను.

ఎస్టిమేటు మొత్తము రు. 1,93,450

ఎన్. సుబ్బారావు,
చీఫ్ ఇంజనీరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు [ప్రాజెక్టు విభాగము]

శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు [సివిలు]

శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా

టెండరు నోటీసు నెం. 5/67-68

ఈ దిగువన సుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు K—2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు) సూపరింటెండింగ్ యింజనీరువారికి, శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు 25—1—1968 తేది సాయంత్రము 4—00 గంటల వరకు వేసుకొనబడును.

పనుల నెంబరు	పని పేరు	ధరావత్తు	టెండరుఫారముల ఖరీదు	కంట్రాక్టు కాల పరిమితి
1.	శ్రీశైలము ప్రాజెక్టు నిర్మాణ కార్యదాయము రిచ్ ch 120'—300' వరకు కాంక్రీటులో పిల్లరులు కట్టుట.	4,350/—	రు. 15—45	రు. పై 1½ సంవత్సరములు
2.	శ్రీశైలము ప్రాజెక్టు నిర్మాణ కార్యదాయము రిచ్ ch300'—470' వరకు కాంక్రీటులో పిల్లరులు కట్టుట.	4,440/—	15—45	1½ సంవత్సరములు

టెండరు ఫారములకు ధరఖాస్తులు సూపరింటెండింగ్ యింజనీరువారి పర్సనల్ అసిస్టెంటువారికి (శ్రీశైలము ప్రాజెక్టు సివిలు సర్కిలు (శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ పోస్టు, కర్నూలు జిల్లా) పంపవలెను పంపుము. టెండరు ఫారములకు (శ్రీశైలము ప్రాజెక్టులో స్టేటు బ్యాంకులవే ఇండియా బ్రాంచిమాత్ర "Pay and Accounts Officer' (శ్రీశైలము ప్రాజెక్టు వారి ఖాతాకు లేక వార్కాపురము నగర బ్రాంచిలో ఉదాను P. W. I. Remittances ఖాతాకుగాని, చెల్లించి, సదరు డ్రాఫ్టుగాని లేక చలాను ధరఖాస్తుతో పంపవలెనని పంపుము.

టెండరు ఫారములకు ధరఖాస్తులు 16—1—68 తేదీలోగా పంపుకొనవలయును.

టెండరు ఫారములు అఫీసు పనివేయువేళలలో 19—1—68 తేది లోపల అఫీసు నందు దొరకును. పోస్టుద్వారా పంపబడవు.

టెండరు ఫారములు ఖరీదు ఒక పర్యాయము చెల్లించిన పిమ్మట ఎట్టి పరిస్థితిలోను వాపసు చేయబడదు.

షరా:— శ్రీశైలము ప్రాజెక్టు సివిలు యింజనీరు వారివద్ద రూ. 50,000/—లు గల ఖరీదైన ధరావత్తు గల కంట్రాక్టర్లు పై ధరావత్తు మొత్తములో 2/3 వంతు చెల్లించుటకు అనుమతి యివ్వబడినది)

(సం.) జె. రాజారావు,
సూపరింటెండింగ్ యింజనీర్,
శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు)

కార్మికుల సభలో ప్రధాని ప్రసంగం

జనవరి 11 న హైదరాబాదులో

హైదరాబాద్, జనవరి 5 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి జనవరి 11వ తేదీ సాయంత్రం మూడు గంటలకు భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగే కార్మికుల సభలో ప్రసంగిస్తారు.

పార్లమెంటు సభ్యులు, ఎమ్.ఎల్.ఎ.లు. మ. ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శ్రీ వి. వెంకటస్వామి ఈ విషయాన్ని నిన్న విలేకరులకు ప్రకటించారు.

కాంగ్రెస్ మహాసభ పావనీర్

సర్వాంగ సుందరంగా ప్రచురణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5 : చరిత్రాత్మక మైన 71వ భారత జాతీయ కాంగ్రెసు మహాసభ సందర్భంగా అఖిలభారత సంఘం వారు సర్వాంగ సుందరమైన పావనీరును ప్రచురిస్తున్నారు. ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్, కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు, శ్రీ కె.డి. మాలవీయా, డాక్టర్ పంగి చెన్నారెడ్డి, శ్రీమతి దుర్గాభాయ్‌దేశ్‌ముఖ్ ప్రొఫెసర్ ఎం. వెంకటరంగయ్య, శ్రీ కె. తిమ్మరెడ్డివంటి ప్రముఖుల వ్యాసాలు ఇందులో ఉన్నవి.

400 పుటలుగల ఈ పావనీరులో ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఒక అధ్యాయం కేటాయించబడింది.

—— ::—— :: ——

పాంకాంగ్, జనవరి 5 : ఉత్తర వియత్నామ్‌పై నిన్న దాడిచేసిన అమెరికన్ విమానాలలో మరిమూడు కూల్చివేయబడినవి. రెండు విమానాలు పైలట్‌లేకుండా, ఒకటిని పైలట్‌తోనూ కూల్చివేశారు.

ఉత్తర వియత్నామ్‌పై దాడిచేసిన అమెరికా విమానాలలో ఇప్పటివరకు 2699 కూల్చివేయబడినవి.

కరువుభత్యానికి ముప్పుతెచ్చిన పెండ్లి

హైదరాబాద్, జనవరి 5 : స్థానిక నిజామకాలేజీలో ఒక ఉపాధ్యాయుని, అదే విభాగం మీదుగా కరువుభత్యమును, ఇంటి అద్దె అలవెన్సును పోగొట్టుకొన్నది.

సదరు ఉపాధ్యాయిని కాలేజీలో పనిచేసే ఈ ఉపాధ్యాయుని పెండ్లి చేసుకున్న వెంటనే, అదే సర్టిఫికేటు లిచ్చి దాఖలు చేసి బారికేడువారి, డి.ఇ.ఓ.కు, ఆడిట్ అధికారికు పేరట అమెను తరిగి ఉద్యోగంలోకి తీసుకున్నారు.

అమెకు జీతం పెరగనికి పాత్రుడు పుట్టినదని, పెండ్లిలో అదే సర్టిఫికేటు పరిస్థితులు మారి పోయాయని కాలేజీ సిబ్బంది సమర్పించారు.

'హనోయ్ శాంతివాంఛను నిరీక్షించి చూడాలి'

అమెరికా విదేశాంగ మంత్రి రస్క్ వ్యాఖ్య

శాంతి సంభాషణలపై ఉత్తర వియత్నామ్ చేసిన తాజా ప్రకటన చిత్తశుద్ధితో కూడినదో లేక ప్రచారంకోసం చేసినట్టిదో వివరాలు తెలుసుకోడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని విదేశాంగమంత్రి డీన్‌రస్క్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీరస్క్ నిన్న ఇక్కడ జరిపిన విలేకరుల సమావేశములో మాట్లాడుతూ, అమెరికా గనుక దేనినుంచి బాంబింగు విరమిస్తే శాంతి సంభాషణలు జరపడానికి సిద్ధంగా వున్నట్లు హనోయ్ గల నేపథ్యవారంతా చేసిన ప్రకటన కొత్తది గనే వున్నప్పటికీ, ఇంకా అనేక ప్రశ్నలు మిగిలివున్నవని అన్నారు.

ఉత్తర వియత్నామ్ విదేశాంగమంత్రి గుయెన్ డుయ్‌ట్రిన్ హనోయి రేడియోలో ప్రసంగిస్తూ పై ప్రతిపాదన చేశారు.

కాని ఈ ప్రకటన చిత్తశుద్ధితో శాంతిని కోరుతున్నది లేక ప్రచారం నిమిత్తం చేసినదో రాబోయే రోజులలోనే చెప్పగలమని రస్క్ చెప్పారు.

గత సెప్టెంబరు 29 వ తేదీన జాన్సన్ చేసిన ప్రకటన ప్రకారం ప్రయోజనాత్మకమైన చర్చలు దారితీసే పక్షంలో ఆపివేసిన విమాన దాడులను నిలిపివేయడమ్—పైకిలో మూర్ఖత్వమేనని అయన చెప్పారు.

శాంతి సంభాషణలు జరుగుతున్న సమయంలో బాంబింగు విరమణ అమాయకపు ఉత్తర వియత్నామ్ తన ప్రయోజనానికు వినియోగించుకోవాలని జ్ఞాన్సన్ సెప్టెంబరు 29 నాటి ప్రకటనలో స్పష్టం చేశారు.

రాయిటర్ వైఖరి ప్రకారమైతే, ఇప్పుడు వియత్నామ్ ఉద్దేశాలను పరిశీలించేటందుకు సమావేశమవడం వీలవుతుందా అని విలేకరులు ప్రశ్నించగా శ్రీ రస్క్ మాట్లాడుతూ, ఉత్తర వియత్నామ్ తాజా ప్రకటన విషయంలో ముందు తెలుసుకోవాలని చెప్పారు.

శాంతి అన్వేషణలో అమెరికా తన వంతు బాధ్యతను నిర్వర్తించబడని కాబట్టి ఇప్పుడు పోనూని రస్క్ పునరుద్ఘాటించారు.

—— ::—— :: ——

అంజార్, గాంధీధామ్ కండ్లాలలో స్వల్ప భూకంపనలు

రాజకోట, జనవరి 5 : కచ్చి నియోజకవర్గంలోని అంజార్ పట్టణంలో నిన్న రెండు సార్లు స్వల్పంగా భూమి కంపించింది.

భూకంపం పరిణామం ఎట్టి నష్టమూ జరిగినట్లు వార్తలు రాలేదు. బుధవారంనాడుకూడా పట్టణంలో భూమి స్వల్పంగా కంపించింది.

దగ్గరలోని గాంధిధామ్‌టౌన్‌షిప్, కండ్లా నగర పట్టణాలలో కూడా, నిన్న మధ్యాహ్నం 5 గంటలకు 3 సార్లు భూమి కంపించింది.

11 సంవత్సరాల క్రితం అంజార్ పట్టణంలోను ఆ పరిసర ప్రాంతాల్లోను భూకంపం సంభవించి 100 మందికి పైగా మరణించారు.

కేంద్రమంత్రులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5 : కేంద్రమంత్రి మండలి మంత్రి శ్రీ విద్యాసాగర్ శుక్లా జనవరి 7 వ తేదీన ఉదయం ఉస్మానియా యూనివర్శిటీలో పాల్గొంటారు. 11 వ తేదీన వరంగల్‌లో పాల్గొంటారు, ఎర్రగడ్డ, అజంతా అను సంస్థలందుకు వెడతారు. హైదరాబాదులో వారు రేపు అక్కడ ఉండి ఢిల్లీలో బయలు దేరుతారు.

కేంద్ర సహాయ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ ఆదివారం ఉస్మానియా విశ్వవిద్యాలయానికు వెడతారు. తరిగి 10 వ తేదీన, సాయంకాలం 4.30 గంటలకు విమానంలో ఢిల్లీ వెళతారు. వారు, రేపు మధ్యాహ్నం అతిథిభవనంలోనే వుంటారు.

కేంద్ర విద్యుత్ సరఫరా సహాయ మంత్రి శ్రీమతి జహాంగీర్ పాటేల్, ఉపమంత్రి శ్రీమతి జహాంగీర్ పాటేల్‌గారు, ఉపమంత్రి శ్రీమతి జహాంగీర్ పాటేల్‌గారు, ఉపమంత్రి శ్రీ ఎ. రాజారాం ఇక్కడకు విమానంలో చేరుకొంటారు. తరిగి 9 వ తేదీ సాయంకాలం విమానంలో వెళ్లిపోతారు. వారు రేపు అతిథి భవనంలో బసచేస్తారు.

అస్సాం రాష్ట్రపు సహకార పునర్నిర్మాణ మంత్రి శ్రీ దేవేంద్రనాథ్ పాఠక్ రేపు ఏలూరు నుంచి హైదరాబాదు ఎక్సుప్రెస్‌లో 8 వ తేదీ ఉదయం ఇక్కడకు చేరుకొని, తరిగి 11 వ తేదీన, హైదరాబాదు వదలి వెడతారు. ఇక్కడ వారు (సర్కిట్ హౌస్ అతిథి భవనంలో బస చేస్తారు.

రాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్ మద్రాసులో బుధవారంనాడు ప్రముఖ తమిళ సమావేశాలను ప్రారంభించారు.

హైదరాబాద్ కార్పొరేషన్ 68-69 వార్షిక బడ్జెటు

సర్వసభ్య సమావేశంలో యాదగిరి సమర్పణ: టౌన్‌హాలు నిర్మాణానికి 1 లక్ష కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5: నగరపాలక సంఘం, 68—69 వార్షిక బడ్జెటును నిన్న సాయంకాలం సర్వసభ్య సమావేశంలో నగర సంఘం అధ్యక్షులు శ్రీ యస్. యాదగిరి ప్రవేశపెట్టారు. హైదరాబాదు నగర పాలక సంస్థకు రు. 4,770,6,398 గా అంచనా వేయబడింది. ఇందులో రు.4,770,6,398 సరుకు పుచ్చుకుంటుంది పోగా రు. 475,827,68గా అంచనా వేయబడింది. ఇందులో కొత్తగా మరో 55,00,000 సరుకు పుచ్చుకుంటుంది. ఇలా మొత్తం 90 శాతం నుండి 95 శాతం వరకు అంచనాలతో బడ్జెటులో యాదగిరి సమర్పించారు.

సైకిళ్ళపై పన్నులు, కైలాసపురం సంతపేటలోని దుకాణ, నివాసగృహ పన్నులను కూడా అధికం చేయడం వల్లనే కొత్తగా ఆదాయం వస్తుందని శ్రీ యాదగిరి తెలిపారు. ఇందులో కార్పొరేషన్‌కు తగిన మొత్తం ఖర్చుపెట్టి చేయాలని, కమిషనరు చేసిన ప్రత్యామ్నాయ సూచనలు స్థాయీసంఘం అంగీకరించిందని శ్రీ యాదగిరి చెప్పారు.

కమిషనర్ ఆదాయాలపేరిట వ్యాపారపన్నులు స్థాయీ సంఘం సవరించి చర్చించి, ఖరారు చేసింది. కమిషనరు ప్రతిపాదించినట్టుగా పన్నుల్ని పెంచుకోవడం వల్ల 60 శాతం రోడ్ అమలు చేయాలని మాత్రం సర్టిఫికేటులోని తెలుపు చేశారు.

పారిశుధ్య సిబ్బంది స్థానంలో కనీసం 5 వేల మంది నియమించి రాత్రిపూట, సెలవు సరఫరా గ్రేడుకు కనీసం రు. 10 లక్షల చొప్పున అందించడమే, దేనికి ఖర్చు పెట్టడంలేదు. 30 లక్షలు జమ అయినట్లు కూడా చెప్పి చెప్పి ఇవ్వబడ్డాయి. శ్రీ యాదగిరి వివరించారు.

కనీసపు సౌకర్యాలకు నోచుకోని సుమారు 5 వేల కుటుంబాలు (ప్రస్తుతం గ్రేడు 1100 నుంచి 1,200 వరకూ రావలసి వున్నదని తెలుపుతూ యా కార్యక్రమం 1965లో మంజూరు చేయబడింది, దానికి అయినా రు. 7 లక్షలు కార్పొరేషన్, పన్నులు ఫండు ఫండు నిధులు రు. 21 లక్షలు ఇవ్వబడినవని అధికారి తెలిపారు.

సాక్సులు అభివృద్ధి పనులు మొదలైనవి సంతోషించి రుణం, నెలవారీ వాయిదాలు కూడా ఆదాయం వస్తుందని కార్పొరేషన్ అధికారులు అన్నారు.

66—67లో ప్రభుత్వం గ్రాంటుగా రు. 10 లక్షలు, రు. 20 లక్షలు పెంచినదనీ, దాని సర్దుబాటు, రు. 10 లక్షలు ఖర్చుచేయడం, రు. 2 లక్షలు పన్నుల మీద నిర్వహణలకు కూడా నిర్వహణ పరిధులోకి వస్తుందని 10 శాతం రోడ్ అమలు చేయాలని మాత్రం సర్టిఫికేటులోని తెలుపు చేశారు.

పారిశుధ్య సిబ్బంది స్థానంలో కనీసం 5 వేల మంది నియమించి రాత్రిపూట, సెలవు సరఫరా గ్రేడుకు కనీసం రు. 10 లక్షల చొప్పున అందించడమే, దేనికి ఖర్చు పెట్టడంలేదు. 30 లక్షలు జమ అయినట్లు కూడా చెప్పి చెప్పి ఇవ్వబడ్డాయి. శ్రీ యాదగిరి వివరించారు.

కనీసపు సౌకర్యాలకు నోచుకోని సుమారు 5 వేల కుటుంబాలు (ప్రస్తుతం గ్రేడు 1100 నుంచి 1,200 వరకూ రావలసి వున్నదని తెలుపుతూ యా కార్యక్రమం 1965లో మంజూరు చేయబడింది, దానికి అయినా రు. 7 లక్షలు కార్పొరేషన్, పన్నులు ఫండు ఫండు నిధులు రు. 21 లక్షలు ఇవ్వబడినవని అధికారి తెలిపారు.

సాక్సులు అభివృద్ధి పనులు మొదలైనవి సంతోషించి రుణం, నెలవారీ వాయిదాలు కూడా ఆదాయం వస్తుందని కార్పొరేషన్ అధికారులు అన్నారు.

(మిగతా 6 వ పేజీలో)

సైనిక పాలన ప్రమాదం లేదు

శ్రీమతి గాంధీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 5: దేశంలో సైనిక నియంతృత్వం ఏర్పడుతుందని తాము భావించడం లేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఇక్కడ విలేకరుల గోష్ఠిలో తెల్పారు.

ప్రధాన రాజకీయపక్షాలు సమావేశమవడం సంతోషించదగినదనీ, అది మరింత తుంటుంది అన్నారామె. ఇలా కలుసుకోవడం అవసరమని చెప్పినట్లు.

కాంగ్రెసుకు ప్రత్యామ్నాయాలు ఏర్పడుతున్నాయనీ, అది ప్రజాస్వామ్యానికి పరిణామమని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికి ఎన్నికలు జరుపుతూ ఉండడం ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరమైన పరిణామమని ఆమె అన్నారు.

ప్రజలకు తమకు నమ్మకం వున్నదని, ప్రజలు తమకు ఓటు వేస్తారని ఆమె అన్నారు. 1967 ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ఎదుర్కొన్న పరాజయాలు తమ పార్టీ పనితీరు మెరుగుపడడానికి దోహదపడ్డాయని ఆమె అన్నారు.

కాంగ్రెసు పార్టీ ఎన్నికల్లో

పదవీ వ్యామోహం స్థానే సేవానిరతి

నూతన కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప పిలుపు

బెంగుళూరు, జనవరి 4.

అధికార రాజకీయాలను సేవాతత్పరతకు ఉద్దేశించిన రాజకీయాలుగా పరివర్తనం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదని కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ ఎస్ నిజలింగప్ప పేర్కొన్నారు.

"మానవుడు అధికార అరాధకుడుగా రూపొంది దానినే తన లక్ష్యంగా ఎదురు చూస్తున్నాడని అది దుష్ట వ్యూహంగా మారినదని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో జనవరి 8 వ తేదీనుంచి జరిగే భారత జాతీయ కాంగ్రెస్ 71వ సమావేశం సందర్భంగా తీసుకుని వస్తున్న సావనీర్‌కు వ్రాసిన ప్రత్యేక వ్యాసంలో ఆయన పై విధంగా అన్నారు. అధికార వాంఛ పేరితమైన రాజకీయాల వల్ల కాంగ్రెస్‌వాదులు అప్రమత్తంగా వుండాలని దీనికి సరియైన చర్యలు కనుగొనాలని ఆయన కోరారు.

దేశ శ్రేయస్సు దృష్ట్యా, స్వాతంత్ర్య పోరాటంలో ఉన్నతసేవాలక్ష్యాలు, త్యాగాలకు ఉద్దీపనమైన కాంగ్రెస్ సంస్థ ఇప్పుడు శోచనీయమైన స్థితికి దిగజారిపోయిందనుచున ఆ సంస్థ శ్రేయస్సు దృష్ట్యా కూడా ప్రతి కాంగ్రెసువాది ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన కోరారు.

హింసాయుత చర్యలను, క్రమశిక్షణారాహిత్యాన్ని శాంతి భద్రతలవల్ల గౌరవభావం లేమిని ప్రోత్సహిస్తున్న ఆందళనకరమైన దొరణి ఇప్పుడు కానవస్తున్నదని మరోన్నారు దొరమలు, విచ్ఛిన్నకర దొరమలు కూడ తరచుగా కానవస్తున్నవని శ్రీ నిజలింగప్ప అన్నారు.

సూత్రాలపై సక్రమమైన బేధాభిప్రాయాలు వుంటే అవి అర్థం చేసుకొనదగినవని, కాని తీవ్రమైన కక్షలు, విబేదాలు, స్వప్రయోజనాలకోసం సాగించే కుట్రలు గర్హనీయములని అవి దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్టపాలు చేసి పరస్పర వినాశకరమైన విగా పరిణమిస్తాయని ఆయన అన్నారు. ఈ దొరణులు దేశంలో క్రమశిక్షణారాహిత్యపు వాతావరణాన్ని విస్తరింపచేసినవన్నారు.

మంత్రుల సంబంధించిన బలహీన, క్రమశిక్షణా రాహిత్యం, విధానాలు, కార్యక్రమాల అమలులో ఉదాసీనత కారణంగా గత ఎన్నికలలో కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ బాగా దెబ్బతిన్నదన్నారు.

జాతీయ నాయకులు చూపిన ఉత్తమ ఆదర్శ మార్గాలను అనుసరించ కాంగ్రెస్ వారు వారికి గుర్తుచేశారు. ముందు చూపుకంటే అధికారం వెనుక చూపు దిరణిలో ఉంటే వృద్ధ కాంగ్రెసువాదులు, స్వాతంత్ర్య సమరపు కటిన పరీక్షను చవి చూడని కొత్త తరం వారి అసహనాన్ని గుర్తించాలని అన్నారు.

ఈ స్వాతంత్ర్య పోరాటం నూతన తరం వారికి ఒక చరిత్రాత్మక విషయమని, ప్రకృతి సూత్రానికి అనుగుణంగా పాతతర్పు కొత్త పరిస్థితులకు అనుగుణంగా మారాలని కాని ఇది సాఫీగా జరగాలని అన్నారు. అలా కాని పక్షంలో అది పెరపాట్లకు దారి తీసి ప్రగతికి అవరోధం కలిగిస్తుందన్నారు.

కాంగ్రెసు స్వేచ్ఛాయుతమైన జన సామాన్యంలో కూడిన చిరకాల ప్రాచుర్యం కల సంస్థ అని అన్ని రకాల ప్రజలు దీనిలో చేరాలన్న విషయం సుస్పష్టమని, వారిలో కొందరు చెప్పుకొనదగిన సేవ చేయబూనక పోయి ఉండవచ్చునని, అదర్శంసంఘీభావంద్వారా వారిని ప్రయోజనవంతులైన సభ్యులుగా రూపొందించాలని అన్నారు.

గోదావరి నదిలో బోటు బోల్తా

ఆరుగురి దుర్మరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4: గత శనివారం నాడు ఆదిలాబాద్ జిల్లాలోని శత్పల్లి గ్రామ సమీపంలో గోదావరి నదిలో ముగ్గురు మహిళలు మరో ఆరుగురు కొట్టుకునిపోయినట్లు ఇక్కడకు అందిన అధికార వార్తల్లో తెలుస్తున్నది. వారు వరికి ఆవల ఒడ్డునవున్న శారదంపల్లి గ్రామానికి బోటులో వెడుతుండగా బోటు తిరగబడిపోయిందని తెలుస్తున్నది. ఇంత వరకు నలుగు మృతదేహాలు దొరికినవి.

---:o:---

సర్పిపట్నం తాలూకాలో భూమిలేని పేదలకు పట్టాల పంపిణీ

సర్పిపట్నం, జనవరి 4: విశాఖపట్నంజిల్లా సర్పిపట్నం తాలూకాలో 19 మంది హరిజనులు 11 మంది గిరిజనులు, మరి 86 మంది భూమి లేని పేదలకు మొత్తం 551—89 ఎకరాల భూమికి 116 పట్టాలను సర్పిపట్నం తహశీల్దారు శ్రీ పి. పట్టాభి రామయ్య మంజూరు చేశారు. సబ్‌కలెక్టర్ (ఇన్‌ఛార్జి) శ్రీ పి.రామకోటయ్య గతనెల 31వ తేదీన ఈ పట్టాలను పంచిపెట్టారు.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఎస్.ఎస్.పి. మంత్రుల రాజీనామా

విధాయక్ ... మంత్రివరానికి కిష్ట స్థితి

లక్నో, జనవరి 4: ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వంలోని ముగ్గురు సంయుక్త సోషలిస్టు మంత్రులు ఇద్దరు ఉప మంత్రులు రేపు తమ రాజీనామాలు సమర్పిస్తారు. దీనితో 9 మంది మంత్రివరానికి మరొక సంక్షోభం ఏర్పడుతుంది.

గయలో జరిగిన ఎస్. ఎస్. పి. జాతీయ మహాసభలో తీసుకున్న పార్టీ పక్షనియాలను పురస్కరించుకుని వీరు రాజీనామాలు చేస్తున్నారు.

ఈ రాజీనామాలను గురించి ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను ప్రశ్నించగా, "ప్రభుత్వం నుంచి వైదొలగాలని వారు వంచిస్తే నేనేమి చేయగలను. రాజీనామాలు వారు అందివ. రోజునే వాటిని ఆమోదిస్తాను అని అన్నారు.

ఎస్. ఎస్. పి. కూడా వైదొలగితే ప్రభుత్వం ఏ విధంగా మనజాలుతుందని ప్రశ్నించగా సంయుక్త విధాయకదల్ ప్రభుత్వం మనజాలిన, లేకపోయిన తాను విచారించనని ముఖ్యమంత్రి అన్నారు.

ఎస్. ఎస్. పి., సంయుక్త విధాయకదల్ నుంచి ఉపసంహరించుకొనునంతకాలం ప్రస్తుత ప్రభుత్వం పతనమయే సమస్య ఏర్పడదన్నారు.

45 మంది సభ్యులు గల ఎస్. ఎస్. పి. సంయుక్త విధాయక దల్‌లో రెండవ ప్రధాన పక్షం.

అంతకు ముందు రాష్ట్ర ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ లక్ష్మీసింగ్‌భదౌరియా నేటిక్కడ ఒక ప్రకటన చేస్తూ తమ పార్టీ మంత్రులు ప్రభుత్వంనుంచి ఉపసంహరించుకొంటారని రేపు వారు తమ రాజీనామాలు రాష్ట్ర గవర్నరుకు సమర్పిస్తారని అన్నారు.

ఎస్. ఎస్. పి. మంత్రులు ప్రభుత్వం నుంచి ఉపసంహరణకు గల కారణాలు, పోటీలు అత్యాచారాలు పెరగడం, అందరికీ ఆమోద ప్రదమైన ఉమ్మడి కార్యక్రమాన్ని ఆమోదించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందడ మని అయన విలేకరులకు గోష్ఠిలో తెలిపారు.

మంత్రివర్గ సభ్యులతో ఇందిరాగాంధీ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 4:- భారత జాతీయ కాంగ్రెస్ హైదరాబాద్ సమావేశం ముందు చర్చకు వచ్చే అంశాలు, అది ఆమోదించవలసిన తీర్మానాలను గురించి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేటి రాత్రి కొందరు మంత్రి వర్గ సహచరులతో చర్చలు జరిపారు. శ్రీమతి ఇందిరాగాంధితో ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం, రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్, పారిశ్రామికాభివృద్ధి, కంపెనీ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ ఫకృద్దీన్‌అలీ అహ్మద్, వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్‌లు చర్చలు జరిపారు.

ప్రధాని ఇందిరా గాంధీ ... ప్రారంభించారు. ముఖ్యమంత్రి అన్నాదురై రాజాజీకి నివాళి సమర్పిస్తున్న దృశ్యం

కాశ్మీర్‌పై తన వైఖరి ప్రధానికి అబ్దుల్లా వివరణ

న్యూఢిల్లీ, జనవరి 4:

షేక్ అబ్దుల్లా నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని ఆమెకు తాము కాశ్మీర్ విషయంపై తమ అభిప్రాయాలనువివరంగా చెప్పామనీ ఆమె శ్రద్ధగా ఆలకించారని ప్రకటించారు.

షేక్ అబ్దుల్లా ప్రధానిని కలుసుకుని బయటకు వచ్చిన తర్వాత విలేఖరులాయనను ప్రశ్నలు వేయగా, ఒక్క సమావేశంలోనే కాశ్మీర్ సమస్యకు, భారత, పాకిస్తాన్ సంబంధాలు అన్నీ చర్చించడం సాధ్యంకాదనిఅన్నారు.

ఆయన శ్రీమతి ఇందిరాగాంధిని 7 గంటలకు సందర్శించారు.

మీరు శ్రీ అయూబ్‌ఖాన్‌ను కలుసుకునే టందుకు పాకిస్తాన్‌కు వెళ్తారా ? అని విలేఖరులు అడిగారు.

ఈ విషయం నేటి సమావేశంలో చర్చించ లేదని ఆయన అన్నారు.

నిజానికి యీ విషయాన్నీ ఒక్క సమావేశంలో చర్చించ సాధ్యం కాదని, యింకా కొన్ని పర్యాయాలు సమావేశాలు జరిగే అవకాశాలున్నాయని శ్రీ అబ్దుల్లా అన్నారు.

కాని రెండవ సమావేశం ఎప్పుడూ అన్నది ఇంకా తేదీ నిర్ణయం కాలేదు. కాని నేడు శ్రీ షేక్ అబ్దుల్లాచెప్పినవిషయాలపై ప్రధానితమ అభిప్రాయాలు తర్వాతి సమావేశం యివ్వగలరని అన్నారు.

అయితే ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పిన దానినిబట్టి షేక్ అబ్దుల్లాకు ప్రధానిని కలుసుకునే అవకాశం అసలు హైదరాబాద్ కాంగ్రెసు సమావేశంకు వెళ్లేలోగానే యివ్వగలరని తెలుస్తోంది.

నేటి సమావేశం అయిన తర్వాత మీరు సంతృప్తి చెందినారా ? మీకు దీనివలన ప్రోత్సాహం లభించిందా ? అని విలేఖరులు వేసిన ప్రశ్నకు "ఈ సమావేశాన్ని ఆ దృష్టిలో చూడకూడదని శ్రీ అబ్దుల్లా జవాబుచెప్పారు.

సమస్యను పరిష్కరించాలి అంటే మనం దాన్ని క్షుణ్ణంగా ఆకళింపు చేసుకోవాలి.

ఆయన యిలా అన్నారు : "మీరు 20 సంవత్సరాలకాలంనిరీక్షించారు. ఇంకెంతోకాలం మిమ్మల్ని వేచి ఉండమని అనను. మీరు ఒక పరిష్కారం కనుగొని తీరాలి.

"మీరు కాశ్మీర్ వెళ్లి గలరా ? అన్న ప్రశ్నకు నేను కాశ్మీర్‌కు స్పష్టమైన దృక్పథంతో మాత్రమే వెళ్లాలనుకుంటున్నాను అని అన్నారు.

జమాతా తమ కాశ్మీర్ యాత్రా ప్రధానితో సమావేశాలు పూర్తి అయిన తర్వాతనే కాగలదని అయిన పేర్కొన్నారు.

నేను తిరిగి ప్రధాన మంత్రిని కలుసుకొనే తేదీ ఆమె నిర్ణయం మీదే ఆధారపడుతుంది అని కూడా శ్రీ అబ్దుల్లా అన్నారు.

ప్రధాని అబ్దుల్లా సమావేశం సుమారు గంటసేపు జరిగింది.

---:o:---

రాజ్‌నారాయణ్ విడుదల

వారణాసి, జనవరి 4: ప్రధాని ఇందిరాగాంధి వారణాసి రాకసందర్భంలో ప్రదర్శనలకు ఆధ్వర్యం వహించినందుకు నిన్న అరెస్టు చేయబడిన ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ మరి ముగ్గురు శాసనసభ్యులను నేడు విడుదల చేశారు.

అయితే శ్రీ రాజనారాయణ్ అరెస్టు అయిన ఇతర కార్యకర్తలు పట్ల పనుభూతిగా రేపు ఉదయంవరకు జైలులో గడప నిశ్చయించుకున్నారు.

---:o:---

బస్సు చెట్టుకు ఢీ : 20 మందికి గాయాలు

మద్రాసు, జనవరి 4:—కంచీపురం నుంచి మద్రాసు వస్తున్న బస్సు యిక్కడకు 20 మైళ్ల దూరంలో ఒక చెట్టుకు ఢీ కొనడం వల్ల 20 మంది ప్రయాణికులు గాయపడ్డారు.

దారి కడ్డంగా వస్తూవున్న పసిపాపను తప్పించుకోబోయిన బస్సు యీ దుర్ఘటనకు లోనైంది.

కాంగ్రెసేతర ముఖ్యమంత్రుల సభ వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 5 : ఈ నెల 9వ తేదీన జరుగవలసి ఉన్న కాంగ్రెసేతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఈ నెలాఖరు వాయిదాపడింది. పార్లమెంటు సభ్యుడు సమావేశకర్త శ్రీ జ్యోతిర్మయిబాసు ఈ విషయాన్ని నిన్న ఇక్కడ ప్రకటించారు.

విషాహారం తిని ముగ్గురిబాలలమృతి

వార్త విని దిగులుతో తల్లి కూడా దుర్మృతి

న్యూఢిల్లీ, జనవరి 4:—ఒక బాలుడు అలాగే అక్కచెల్లెళ్లు యిరువురు యిక్కడ విషాహారం తినడంవల్ల మరణించారు.

బాలకు వయస్సు 13, 8, సంవత్సరాలు ఆహారం తీసుకున్న తర్వాత వాంతులు వగైరాతో బాధపడ్డారు. కనిమరణించారు.

ఈ ఉదంతం వారి తల్లి 45 సంవత్సరాల స్త్రీ కూడా మరణించింది.

అయితే తల్లి కేవలం యీ ఘోరమైన విషాహారం తిన్నందుకు మరణించిందని వైద్యులు అన్నారు.

అదే ఆహారం తిన్న ఆ కుటుంబీకులకు ఏ ప్రమాదం జరుగలేదు.

---:o:---

కాశీ విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్

కేంద్ర విద్యామంత్రి తిరస్కృతి

వారణాసి, జనవరి 4:—కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ తనకు కాశీ హిందూ విశ్వవిద్యాలయం ఒక ప్రత్యేక స్నాతకోత్సవంలో డాక్టరేటు పట్టా ప్రదానం చేయబోగా వలదని నిరాకరించారు. ఇది అక్కరలేదనీ వారు అనుకున్నారని భావింపబడుతున్నది.

సైన్స్ కాంగ్రెసు సందర్భంగా నేడు ప్రత్యేకంగా ఏర్పాటైన స్నాతకోత్సవంలో ఇద్దరు విద్యావేత్తలు డా. అర్మాన్, ప్రొఫెసర్ టి. ఎస్. శేషాద్రి తిరువరు గౌరవ డాక్టరేట్‌లను అందుకున్నారు.

స్నాతకోత్సవానికి విద్యార్థులేవరూ హాజరు కాలేదు.

నిన్నటి అల్లర్ల దరిమిలా నేడు కాశీ ప్రశాంతంగా ఉన్నది.

రాష్ట్రంలో పలుచోట్ల రైళ్ల అటకాయింపు

హిందీ వ్యతిరేకాందోళన జరిపే విద్యార్థుల చర్య : పెక్కు విద్యాసంస్థల మూసివేత

హైదరాబాద్, జనవరి 4:

అధికార భాషాచట్టం సవరణ బిల్లుకు నిరసనగా విద్యార్థులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నట్లు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలనుంచి అందుతున్న వార్తల వల్ల తెలుస్తున్నది. చాలా వరకు కళాశాలలు, ఉన్నత పాఠశాలలను జనవరి 17 వ తేదీ వరకు మూసివేసినట్లు ఈ వార్తలు తెలుపుతున్నవి.

వివిధ ప్రాంతాలలో ఆందళనకారులు రైళ్లపై ప్రధానంగా దాడులు జరిపారు. నిన్న మధ్యాహ్నం పీరాల రైల్వేస్టేషన్‌వద్ద విజయవాడ—రేణిగుంట పాసింజరురైలుపై విద్యార్థులు రాళ్లు రువ్వినట్లు గుంటూరు పోలీసు సూపరింటెండెంట్‌నుంచి వచ్చిన వార్తవల్ల తెలుస్తున్నది. అయితే ఈ సంఘటనలో ఎవరూ గాయపడలేదు.

తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెంటపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు సమారు వెయ్యిమంది రైల్వేస్టేషన్ వద్దకు వూరేగింపుగా వెళ్ళి గూడ్సురైలు బోగీలను కలిపే గొలుసు వూడతీశారని, కాకినాడ—రేణిగుంట పాసింజర్ రైలును ఆపివేశారని మరొక వార్త తెలుపుతున్నది.

నిన్న ఉదయం రైల్వే స్టేషన్‌వద్ద బల్లి పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 1400 మంది పర్యవేక్షణ్‌ను గలుగు సేవు నిలిపివేశారని మరొక వార్త తెలియజేసింది. ఆ రైలుపైగల హిందీ బోర్డులపై బొగ్గు మసి పూసిన తర్వాత రైలును పనిచ్చారు. కర్నూలు ఆర్ట్స్‌కళాశాల విద్యార్థులు వూరేగింపుగా వెళ్లి గోడలపై గల హిందీ చిత్రాల పోస్టర్లు తొలగించారు. హిందీలో గల సైన్ బోర్డులు చెరిపివేశారు.

తూర్పు గోదావరి జిల్లాలో పైస్కూల్స్, మునిసిపల్ స్కూళ్లను జనవరి 17 వ తేదీ వరకు మూసివేశారు.

తిరుపతిలో నమ్మి జరుపుతున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాలకు చెందిన కుర్రవాళ్ళు విద్యార్థులు నేడు గంటన్నరసేపు రేణిగుంట—కాట్పాడి రైలును ఆపివేసి, కొచిలోపై హిందీ వ్యతిరేక వినాదాలు వ్రాశారు. నేడు తెలుపబడిన పద్మావతి స్త్రీల కళాశాల విద్యార్థినులు కళాశాల మూసివేయాలని పోరగా ప్రిన్సిపాల్ అందుకు సమ్మతించి కళాశాల మూసివేశారు.

జనవరి 7 వ తేదీనుంచి జనవరి 17 వ తేదీవరకు సెలవులు విస్తరించాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నిశ్చయించినట్లు వైస్‌ఛాన్సలర్ డాక్టర్ వామనరావు ప్రకటించారు.

ప్రధాని మంత్రితో సుబ్రహ్మణ్యం చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 4: కేంద్రమాజీ మంత్రి, తమిళనాడు కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేటి రాత్రి ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో సమావేశం జరిపారు.

REGD. THE ARYA VAIDYA SALA KOTTAKAL TRADE MARK.

వైద్యరత్నం పి. ఎస్. వారియర్

ఆర్య వైద్యశాల

కొట్టాకల్ (కేరళ స్టేటు)

స్థాపితము : 1902

హెడ్ ఆఫీసు : ఫోన్ నెం. 31. వర్కింగ్ హోం : ఫోన్ నెం. 44. (కొట్టాకల్ పోస్టుఆఫీసు)

కొట్టాకల్ హెడ్ ఆఫీసునుండేగాక, బ్రాంచీలలోని శుద్ధమైన ప్రమాణికమగు ఆయుర్వేదఔషధములు, ... లభించును. కొట్టాకల్‌లో మా చీఫ్ ఫిజిషియన్ పోస్టుద్వారా వైద్య సలహా యివ్వగలరు. పిలిచితే, సమాధి మొదలైన ... చికిత్సలు ... చీఫ్ ఫిజిషియన్ పర్యవేక్షణ క్రింద మా గోల్డెన్ జూబిలీ నర్సింగు హోంలో చేయబడును.

బ్రాంచీలు :

1. కొజికోడు	(ఫోన్ నం. 2165)	కల్లైరోడ్డు
2. తిరూర్	(ఫోన్ నం. 31)	స్టేషను రోడ్డు
3. పాలీమాట్	(ఫోన్ నం. 104)	పడక్కాంతార
4. సేల్సుడిపో	(ఫోన్ నం. 584)	జి. బి. రోడ్డు
5. ఎర్నాకులం	(ఫోన్ నం. 3026)	మహాత్మాగాంధి రోడ్డు
6. "	(ఫోన్ నం. 674)	వైద్యుని నివాసం
7. తిరువనంతపురం	(ఫోన్ నం. 3924)	స్టాచు రోడ్డు
8. ఈరోడ్డు	(ఫోన్ నం. 172)	45 కావేరి రోడ్డు
9. అల్వాయి	సేల్సు డిపో	బ్యాంకు రోడ్డు

మిగతా వివరములకు :

మేనేజింగ్ ట్రస్టీ, ఆర్య వైద్యశాల, కొట్టాకల్.

AKIES/AV 5/2

ఆకాశవాణి

ఆదివారం, జనవరి 7

హైదరాబాద్—ఎ

(360.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 సంగీత కృతి 7.30 ఆమర వాణి 7.45 సూక్తి ముక్తావళి 8.30 గ్రామం.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.15 బాల వినోదం 3.00 "జనని జన్మభూమిశ్చ".

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 వెలుగుబాట 7.30 లలిత సంగీతం 7.45 జానపద లహరి 8.15 పి. సుశీల పాడు 8.20 గజల్ 8.30 చిత్రసీమ 9.15 ఫిల్మ్ సుండ్ 9.45 విజయవాడవారి 10.40 ...

హైదరాబాద్—బి

(265 మీ)

మ:—2.00 చిత్రసీమ 2.20 సుందరకాండ 2.30 ఉద్యోగలేదు

రా:—8.00 కథం 8.30 వయోలిన్ 9.00 ... 10.00 ...

విజయవాడ

(187.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 7.15 సంగీత కృతి 7.30 అమరవాణి 8.30 ...

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 ... 2.00 "జనని జన్మభూమి"

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.15 సంప్రదాయ సంగీత 6.30 ఉభయ కుశలోపరి 6.45 వెలుగుబాట 7.15 పంటసీమలు 7.45 నిన్న నేడు 8.00 చిత్ర తరంగిణి 8.15 స్వాంత్ర్యోద్యమము 8.30 అరుంధతి కార్డ్ 9.45 వయోలిన్ 10.35 ...

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.15 తిరుప్పావై, తిరుప్పళి ఎళుచ్చి 6.55 పద 7.30 చిత్రగానం 8.00 పి. సుశీల 9.30 తెలుగు 10.30 మధురగీతం.

మ:—12.00 గ్రామం 12.30 సూర్యకాంతి 1.00 పద 1.30 ... 1.45 చిత్రగానం 2.10 పిల్లలకు 3.00 మీరు కోరిన పాటలు 3.30 "త్యాగ జీవం"

సా.4.30 గ్రామం 5.30 పద 6.30 వీణ వయోలిన్ 6.15 చిత్రగానం 8.15 గ్రామం 10.30 చిత్రగానం 11.00 ...

నేడు మాకు 25 ఏండ్లు నిండాయి

మాది 25 ఏండ్ల ప్రగతి

	రూ.
అనుమతిపొందిన మూలధనం	8.00 కోట్లు
జారీచేసిన మూలధనం	6.00 కోట్లు
వసూలైన మూలధనం	5.60 కోట్లు
చెల్లించిన మూలధనం	2.80 కోట్లు
నిలవున్న నిధులు	4 కోట్లకు పైన
డిపాజిట్లు	200 కోట్లకు పైన
బాకాయిలు	6 లక్షలకు పైన
ఉద్యోగులు	7000కు పైన
బ్రాంచీలు	6000కు పైన

1943 సం॥ జనవరి నెల చేసిన యూకో బ్యాంకు శంకుస్థాపన జరిగింది. నాటి నుండి నేటివరకూ పన్నుమి నంత్రులూ పెరుగుతూంది. పలువురి సహకారంవల్లనే బ్యాంకు యీ అభివృద్ధిని సాధించగల్గింది. అనగా బ్యాంకుకు నూతనంగా ఉన్న ఆదరణ విశ్వాసం రోజు రోజుకూ పెరిగిపోతున్న బాధ్యతలు; బ్యాంకుతోనే పెరుగుతూన్న ఉద్యోగస్థులు, శ్రద్ధగా, సమర్థంగా, ఎంతో విశ్వాసంతో చేసేవారి సేవలు; పనుల్లోనే కైశ్రద్ధ, నీకతో మారిపోతూ కల్యాణమయం; ఈ బ్యాంకు ప్రాంతి సంఘ సంపదల అమూల్య సలహా సహకారాలు. ఇవన్నీ మా పురోగతికి సోపానాలు.

అది స్వల్పకాలంలోనే కంత పురోగతిని సాధించడం భారతదేశపు బ్యాంకింగ్ చరిత్రలోనే కనివిని ఎరగదు. మొదటి 8 సంవత్సరాలలోనే మన దేశంలోవున్న ప్రైవేట్ రంగంలోని బ్యాంకు లన్నింటిలో పెద్దదైన మొదటి 5 బ్యాంకుల్లో ఒకటైంది యూకో బ్యాంక్.

ప్రగతిశీలమైన మా యూకో పురోగతి దేశప్రజల్లోని చాలా మందికి స్ఫురించలేదేమో. అందుకే వారూ పాలు పంచుకుంటున్నారు. నేడు 25 సంవత్సరాలు నిండిన యూకో బ్యాంక్ దేశానికి, దేశప్రజలకు సాంత్రదాయ సిద్ధంగా హృదయ పూర్వక నమస్కారంచేస్తూ, తన కృతజ్ఞతను వెల్లడి చేసుకుంటోంది. దేశానికి, దేశ ప్రజలకూ అవసరం విశ్వాసంతో సేవచేయగలిగినందుకూ సంతోషం కల్గుతోంది.

రజత జయంతి

1943—1968

THE UNITED COMMERCIAL BANK LIMITED

ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు : కలకత్తా

గంటల పంచాంగం

శ్రీప్లవంగనామ సం. పుష్య మాసం శు. పక్షం
1968 సం. జనవరి 6 శనివారం
సూ: ఉ: 6.00. సూ. అ: 24.00, చంద్రుడు: ఉ. 6.20 నుండి 5.12 వరకు.
1968 సం. జనవరి 7, ఆదివారం
సూ: ఉ: 6.42. సూ. అ: 7.15, చంద్రుడు: ఉ. 8.42 నుండి 10.50 వరకు

ఆంధ్రపత్రిక

ఎవనిచేతను యేమి లేదు
నరవర యుత్రియము తన మనంబునకును దా
రొరులకు పని సేయుకునికి
పరాయణము సంసార ధర్మ పథములకెల్లన్
సుపోభారతవమ

శ్రీప్లవంగనామ సం. పుష్య మాసం శు. పక్షం
శనివారం

అబ్దుల్లా ఆలోచన

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో షేక్ అబ్దుల్లా మంతనాలు జరిపారు. ఈ మంతనాలు సుహృద్భావంతో సాగినట్లు ఆయన ఆ తర్వాత చెప్పారు. అంతేగాక ప్రధాన మంత్రితో ఇంకా కొన్ని వరుస మంతనాలు జరుగగలవని, ఇప్పుడు జరిగినవి మొదటి వరుస మంతనాలేనని గూడా ఆయన చెప్పారు. ఇప్పుడు శ్రీ అబ్దుల్లా చెబుతున్న మాటలలో ఇంకో విశేషం కూడా ఉంది. ప్రధాన మంత్రితో ఈ అన్ని వరుసల మంతనాలు పూర్తై, తాము చేయవలసిన లేక చేయగల పనిని గురించి ఒక విశదస్థితి ఏర్పడిన అనంతరమే తర్వాత కార్యక్రమాన్ని ఆయన నిర్ణయించుకోగలరని తెలియవస్తున్నది.

షేక్ అబ్దుల్లా మీద అన్ని రకాల నిర్బంధాలు తొలగింపబడినాయి. ఆయన ఏరకమైన కార్యక్రమాన్నైనా అవలంబించవచ్చు. ఏమి మాట్లాడినా మాట్లాడవచ్చు. అక్కడ నిర్బంధాలు ఏమీలేవు. అయితే ఆ మాట్లాడేది, ఆ చేసేది భారత దేశం భద్రతకు, ప్రాదేశిక సమగ్రతకు విరుద్ధం కానిదిగా ఉండేట్లు, ఒక్కటి మాత్రం ఆయన గుర్తుచూచుకోవలసి వుంటుంది.

అట్లా చూచుకోవడం ఆయన ఉద్దేశించి, బహిరంగంగా ప్రకటిస్తున్న కార్యక్రమం నిర్వహణకు గూడా ప్రయోజనకారి అవుతుంది. భారత పాకిస్తాన్‌ల కార్యక్రమం నిర్వహణకు గూడా ప్రయోజనకారి అవుతుంది. భారత పాకిస్తాన్‌ల మధ్య సయోధ్యను సాధించడం, తద్వారా భారత ఉపఖండంలో శాంతిని, భారత పాకిస్తాన్‌ల మధ్య స్నేహానుభవాన్ని సాధించడం తమ లక్ష్యంగా శ్రీ అబ్దుల్లా పేర్కొంటున్నారు. అంతేగాక భారత దేశం యోగక్షేమాలకు భంగకరాలు కాగల పనులు గూడా తాము ఏమీ చెయ్యము; అట్లా అని తమ మిత్రులకు వాగ్దానం కూడా చేశామని ఆయన చెబుతున్నారు. అంటే, భారత పాకిస్తాన్‌ల మధ్య సయోధ్యను సాధించాలంటే సమచిత్తతతో నిరుద్వేగంగా వ్యవహరించవలసిన అవసరాన్ని శ్రీ అబ్దుల్లా గుర్తించారని వ్యక్తం అవుతున్నది.

కాశ్మీరును గురించి, కాశ్మీర్ వ్యవహారం పరిష్కారం గురించి శ్రీ అబ్దుల్లా ఏమి చెప్పారు, అంటే ఏమిటో మాత్రం ఆయన వివరించిన జాడ కన్పించదు. ఆ వివరణ చాలా అవసరం.

అయితే ఆయన పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పిన మాటలను బట్టిచూస్తే, ఆయన ముందు కార్యక్రమం తాష్కెంట్ ఒప్పందంలోని అంశాలు ప్రాతిపదికగా ఉంటుందని అనుకోడానికి కారణం కన్పిస్తున్నది. ఎందుచేతనంటే తాష్కెంట్ ఒప్పందాన్ని ఇటు భారతదేశం అటు పాకిస్తాన్ కలసి కుదుర్చుకున్నాయి. రష్యా ఈ ఒప్పందాన్ని కుదిర్చింది. అమెరికా గూడా అందుకు అనుకూలాన్ని ప్రకటించి ఉంది. ప్రపంచంలో అగ్రతర రాజ్యాలు ఆ ఒప్పందాన్ని సమర్థిస్తున్నాయి. భారత పాకిస్తాన్‌లు ఆ ఒప్పందానికి కట్టుబడి ఉంటామని అంటున్నాయి. అందువల్ల ఆ ఒప్పందం ప్రాతిపదికన శ్రీఅబ్దుల్లాతనకార్యక్రమాన్ని నిర్ణయించుకోవడంలో ఆశ్చర్యం లేదు. అయితే ఆ ఒప్పందానికి జీవం, వాస్తవికతలను సమకూర్చడాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తున్నందువల్ల ఆజీవాన్ని, వాస్తవికతను గురించి కూడా దేశానికి విడమర్చి చెప్పవలసిన బాధ్యత ఆయనపై ఉంది. మిత్రులతో మాట్లాడి వారి సలహాను, సహకారాన్ని పొందిన అనంతరం అయినా శ్రీ అబ్దుల్లా ఆ బాధ్యతను పాటించక తప్పదు.

—:o:—

జైయిబర్గ్ పురోగతి

గుండె పర్పిడి జరిగిన కేప్‌టౌన్ దంపతి ద్యుడు

కేప్‌టౌన్, జనవరి [illegible] మొట్టమొదటి సారి జరిగిన డాక్టర్ ఫిలిప్ బ్లైయిబర్గ్ ఆరోగ్యం పురోగమిస్తూనే వున్నదని, అయనకు ఆకలి బాగా వున్నదని, పరిసరాలపట్ల ఆసక్తి చూపుతున్నారని, శస్త్రచికిత్స బృందానికి నాయకత్వం వహించిన ప్రొఫెసర్ క్రిస్‌బెర్నార్డ్ ఉన్నారు.

డాక్టర్ బ్లైయిబర్గ్ రక్తనాళాలలోనికి ప్లాస్టిక్ పంపడానికి అమర్చబడిన గొట్టాలన్నీ తీసివేయబడినవని గ్రూట్‌స్కూర్ ఆసుపత్రి ప్రకటన తెలుపుతున్నది.

శ్రీ లూయీ వాష్కాన్‌స్కీ ఎలక్ట్రోకార్డియోగ్రామ్‌పరీ కనిపించిన చిహ్నాలనుబట్టి డాక్టర్ బ్లైయిబర్గ్ కార్డియోగ్రామ్‌గా కూడా కనిపించడం ప్రారంభిస్తోందని [illegible], ఈ చిహ్నాలు విస్కాన్‌స్కీ వద్దకు తీసుకొనబడిన తిరస్కరిస్తున్నదానికి చిహ్నాలుగా తొందరపడి నిర్ణయించి వీరపాటు చేశామేమోనని [illegible] ప్రొఫెసర్ బెర్నార్డ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

మనిషిగుండె బదలాయింపునకు, ఏ జంతువులు అయ్యర్హమైన దాతలు కాలేవని అడగ్గా, సెన్సాసైజు కోతులు, ముఖ్యంగా గొల్లాలు, బాబూన్‌లు యింటికు ఉపయోగపడగలవని అయన తెలిపారు. పంటలను అవసరమైన సైజుకు పెంచడం పిలువబడి గనుక, వాటి గుండెలు కూడా పనికిపస్తాయని ఆయన అన్నారు.

—:o:—

కాంగ్రెసు అధ్యక్షుని ప్రత్యేక రైలు

విజయవాడలో స్వాగతం ఏర్పాట్లు

విజయవాడ, జనవరి 5: హైదరాబాదులో జరుగుబోవు అఖిల భారత కాంగ్రెసు మహాసభకు అధ్యక్షత వహించబోవు శ్రీ నిజలింగప్ప, ప్రముఖ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్, మహాసభకు హాజరయ్యే నాయకులు రాష్ట్ర కాంగ్రెసు మంత్రులు, కేంద్ర రాష్ట్ర కాంగ్రెసు నాయకులకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయబడినది. ఈ రైలు ఈ నెల 12 వ తేదీ రాత్రి 7.30 గంటలకు చేరుతుంది. స్టేషనులో రెండవ ప్లాటుఫారంలో స్వాగతం ఏర్పాట్లు చేస్తున్నారు. కనీసం రాత్రి 10 గంటలవరకు యీ రైలు ప్లాటుఫారంలో వుంచగలరు. 6 వ ప్లాటుఫారానికి కూడా ఇంకా సమయంలో భారీగా పందిళ్ళు వేస్తున్నారని తెలుస్తోంది.

సుమారు 500 మంది ప్రతినిధులు యీ రైలులో రాగలరని అంచనా వేయబడుతోంది. వీరందరికి ప్లాటుఫారంలో భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడ నిటి కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు [illegible] వారు ఏర్పాట్లు [illegible]

భారతీయ జనసంఘం మహాసభలు—ఒక సమీక్ష

భారతీయ జనసంఘం 14వ వార్షిక మహాసభలు డిసెంబర్ 28,29,30 తేదీల్లో కేరళలోని కాలికట్ (కోజికోడ్)లో అట్టహాసంగా జరుగుతాయి. ఈ సభలకు ప్రతినిధులు, పరిశీలకులు, సందర్శకులు [illegible] ఆ సభలు ప్రశాంతంగా జరిగాయి.

రక్షణ, విదేశాంగ విధానం

భారతీయ జనసంఘం మన విదేశాంగ విధానాన్ని రక్షణలో ముడిపెట్టింది. ప్రస్తుత విదేశాంగ విధానంలో, వాస్తవికత లోపించిందని ఆరోపించింది. తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ బచ్చరాజ్ వ్యాస్ మాట్లాడుతూ, ఇతరులు ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి పొందడానికి ఆయుధాలు అవసరమని అన్నారు. కేరళలో అంతర్గత ప్రశాంతాన్ని అయిన ఇతరులు భంగం కలిగించకుండా నిరోధించడానికి అయుధాలు అంగీకరించవలసి వస్తుందని అన్నారు.

భారతీయ జనసంఘం ఉత్పత్తిచేయాలని మావోయిస్టు అభిప్రాయపడుతున్నారు. మన ప్రభుత్వం ఇటువంటి సిద్ధాంతాలనే దరణిలో స్వీకరిస్తున్నందువలనే ప్రస్తుత అనర్థాలకు కారణమని పక్షాలు అభిప్రాయపడ్డారు. విదేశాంగ, రక్షణ తీర్మానాలకు అంధ్రప్రదేశ్ విధి శ్రీ అచ్చంపేట సూర్యారావు (ఎం. ఎల్. ఎ) ప్రతిపాదించిన సవరణ ఏకగ్రీవంగా వుంది. చైనా, పాకిస్తాన్ ప్రమాదాలను ఎదుర్కొనడానికి అమెరికా, రష్యాలో ఎవరితోనైనా జాతీయ సంబంధాలు నెలకొనవలెనని ఆయన సూచించారు.

ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి

చేరు. యుద్ధానికి ప్రత్యామ్నాయ మార్గాలని కోరారు. సవరణపై పట్టుపట్టవలసిన అవసరం లేదని కోరారు. రష్యా ఒప్పందాలు చేసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఇతరులు ఒప్పందం చేసుకోవలసిన మంచిగా పార్టీలు సూచిస్తుండగా జనసంఘం స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అవలంబించాలని కోరుతూ అందినంతవరకు రక్షణకు విదేశీ సహాయం స్వీకరించాలని కోరుతున్నారు.

ఆర్థిక విధానం

పారిశ్రామిక విధానంపై జనసంఘం ప్రతిపాదించిన తీర్మానం పరస్పర విరుద్ధంగా వుంది. ఉక్కు సేకరణ, లేవీ విధానాలు తొలగించాలని కోరారు. అవసరమైనంతమేరకు రద్దు కావాలని అన్నారు. పెట్టుబడిదారులు ప్రజాప్రతినిధులు అయినా 12 వేలకు మించి పోవడంతో నిర్వాహకులు సంపూర్ణంగా ప్రతినిధుల అవసరాలను తీర్చలేకపోయారు. అందుకు సవరణ పెట్టించుకోలేదు. అతివాద కమ్యూనిస్టుల లక్ష్యంలోని ప్రభుత్వం, రేపటి అసెంబ్లీలో ఉండడంవల్ల ఇటువంటి చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుందని ప్రతినిధులు ముందుగానే అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది. కేరళప్రభుత్వము కనీసం రద్దు సాకర్యాలైన ఏర్పాటు చేయలేకపోయింది. వసతి సౌకర్యాలను గురించి ముందుగానే విమర్శలకు గురియైన సంగతి విదితమే.

నేడు భారతీయ జనసంఘం కార్యకర్తలలో ఉన్న క్రమశిక్షణ ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీలో ఉండేది. కేవలం ప్రజా సహకారంతో, లభించిన నిధులతో ఈ పార్టీ కార్యకలాపాలను సాగిస్తున్నది. పెట్టుబడిదారులనుంచి గాని, పెత్రామికవేత్తలనుంచిగాని కమ్యూనిస్టుపార్టీలనుగా అన్ని పార్టీలకు లభిస్తున్న ఆర్థిక సహాయం జనసంఘానికి లభించడం లేదు. అయినా మహాసభలకు 12 వేలమంది హాజరుకావడం విశేషం. కార్యకర్తలు ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాలకు చెందినవారు. అనేక కష్టనష్టాలకు వోర్చి కాశ్మీరునుంచి కన్యాకుమారివరకూగల అనేక ప్రాంతాలనుంచి మహాసభలకు ప్రతినిధులు వచ్చారు. వసతులు కొరత ఉన్నా, జనసంఘం కాంగ్రెస్ పార్టీ జరిపేస్థాయిలో ఈ మహాసభలు జరపడం అసాధారణ విషయం. కార్యకర్తల క్రమశిక్షణ దేశాభిమానం, సేవాతత్పరత మహాసభలు ఇంతగా జయప్రదం కావడానికి, పార్టీ బలపడడానికి కారణంగా చెప్పుకోవచ్చు. జాతీయ భావాలు పుష్కలంగా వున్నాయి. కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది.

భారతీయ జనసంఘానికి విస్తృతంగా విస్తారం లేదు. సమాజ సంస్కరణలంటే పడుకునేవారు. సిద్ధాంతాల దిగుమతులట్లా లభిస్తాయి. పరాశక్తిపూజతో మహాసభ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రాచీన సంప్రదాయాలు, పితృవిశ్వాసంపట్ల వీరికి అమిత గౌరవం వుంది. భారతదేశంలోని వివిధ భాషల వారు తమ మతాన్ని పాటించవచ్చునని అందరూ భారతమాత బిడ్డలుగానే మెలగాలని పార్టీ నాయకులు ప్రతి ఉపన్యాసంలో గుర్తు చేశారు. రాజకీయ చాతుర్యం, నిష్పక్షపాతం, నాయకత్వ పటిమలు ప్రొఫెసర్ బలరాజ్ మధోక్ నుంచి నేటి మహాసభలో అధ్యక్షుడైన పండిత దీనదయాళ్ జీ ఉపాధ్యాయ వరకు స్వీకరించారు. పండిత ఉపాధ్యాయ పార్టీ ప్రదర్శనంనుంచి ప్రధాన కార్యదర్శిగా వుంటూ, పార్టీని అభివృద్ధిపరచిన వ్యక్తి. ఆయన మహాసేనాని. కార్యకర్తలకు, శ్రీ మధోక్ ప్రసంగాలలో రసభావం తాండవిస్తుంది. ప్రేక్షకులను ఆయన ముగ్ధులను చేయగలరు. పండిత ఉపాధ్యాయ ప్రసంగాలు కంఠ గంభీరస్వరంలో వుంటాయి. ప్రొఫెసర్ నాథ్ కు కాలికట్‌లోచేసిన ప్రసంగాలు ముఖ్యంగా హిందువులను ఉత్తేజపరచాయి. ఇతర పార్టీలకు మైనారిటీ తత్వవాదులను మాత్రమే కామన, ఈ పార్టీ ఎంత చెప్పినా, వారుచేసే ప్రతి ప్రసంగంలో హిందూ తత్వం గోచరించింది. కాలికట్‌లోని సభకు ఒక శాసనసభ స్థానానికి ముస్లింలీగ్ అభ్యర్థులే ఎన్నికయ్యారు. కాలికట్ కార్పొరేషన్ ముస్లిం లీగ్, అతివాద కమ్యూనిస్టుల ఆధిపత్యంలో వుంది. పట్టణ జనాభాలో ముస్లింల సంఖ్య అధికంగా వుంది. అయినంతలో [illegible]

[illegible] ఆదివారం రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన శ్రీ ఎ. లక్ష్మీ నారాయణ లక్ష్మణ తీర్మానాన్ని ప్రసంగిస్తూ అది పార్టీ విధానాలకు అద్దంగా ఉన్నదని అన్నారు. వ్యాసకులపై సామాజిక అణచివేతను అంతం చేయవలసిన అవసరం వుందని అన్నారు. సామాజిక అణచివేత అంటే దాదాపు బాధితులు కులాలే అని దాదాపు దానిమీద సర్వసాధారణంగా కలుగుతుందని అన్నారు. ఇప్పుడు [illegible] ఇతరులు, గోడలు బద్దలు కొట్టి కొత్త ఇళ్ళు నిర్మించుకోవడానికి ఇంకా ఎన్నో సమస్యలు వున్నాయి. అవాంఛనీయ సంఘటనలు జరుగుతూనే సంఘం మహాసభ ప్రతినిధులలో అయోమయం వుండేది. అయితే పెట్టి దుస్సంఘటన జరగక పోవడం విశేషం. మహాసభ, పూరోంపు హైదరాబాదులకు ఒక సూచనగా నిలిచింది. ఆదివారం రాత్రి జరిగిన బహిరంగసభకు లక్షకు పైగా జనం హాజరయ్యారు. బహిరంగసభలో ప్రొఫెసర్ మధోక్ [illegible] ఆదివారం. [illegible]

[illegible] ముస్లింలీగ్‌కు స్థానంలేదని అయన గట్టిగా చెప్పారు. ఇతర ప్రభుత్వం రద్దు చేయటంలో కైదీగా వుండన్నారు. ఈ సభలో ప్రొఫెసర్ మధోక్ ప్రసంగానికి అత్యంత ప్రాధాన్యం వుంది. ముస్లిం లీగ్‌కు నిలయమైన మలబారు ప్రాంతంలో అయన చేసిన ప్రసంగం అపూర్వమని, రాబోయే ఎన్నికలకు ధైర్యం అవసరమని సభా సదులు అభిప్రాయపడ్డారు.

కేరళలో పరిస్థితి: జనసంఘానికి బలం లేదు. బహిరంగసభకు వచ్చిన జనాన్నిబట్టి ఆ పార్టీ శక్తిని పరిగ్రహించుకుంటుందేమోనని అభిప్రాయం కలుగుతుంది. కేరళలో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడినట్లే ప్రభుత్వంగా అధికారం స్వీకరించిన జనసంఘ శాసనసభ్యులు కేరళ ప్రజలకే దక్కింది. విద్యా విషయాలకు కేరళ ప్రజలు ముందంజ వేశారు. వారు హార్దులు, ప్రయోగాలను కోరతారని గతచరిత్ర రుజువు చేసింది. జనసంఘం కేరళలో అధికారాన్ని స్వీకరించకపోయిన భవిష్యత్తులో కేరళ రాజకీయాలలో అడుగిడే అవకాశాలు కలుగవచ్చునే భావం కలుగుతున్నది. ఈ మహాసభలు కేరళ పార్టీలపులో కొంత సంచలనాన్ని కలుగజేసిన సూచనలు కట్టం చేయు. ఉత్తరాదిన పశ్చిమ్, నాగభూమి, దక్షిణాదిన కేరళలోను విదేశీ వ్యాపారపోటీల పైన ప్రభుత్వాలు పన్నుట్లు జనసంఘం అంటేనా. ఇక్కడి ప్రజలకు బ్రాహ్మణ చేయడమే కర్తవ్యంగా వారు భావిస్తున్నారు. రోడ్డు మ్యినికలయినంత అంధ్ర, పైగూరిలో మహాసభలు జరపడంవల్ల ఆ రాష్ట్ర శాసనసభల్లో జనసంఘం అడుగుపెడుతుందేమో, ఈ మహాసభల్లో కేరళ శాసనసభలో భవిష్యత్తులో జనసంఘం ప్రవేశించాలని పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ అభిప్రాయపడుతున్నారు. ఆశావహం కేరళలో పెట్టి గాని, మనిషిగాని ముందుకు అడుగు వేయలేదు.

ఈ మహాసభల్లో కేరళలో జనసంఘం అధికారం స్వీకరించాలి స్థానమను పుంజుకోగల దన్న వ్యాసం ఎవరూ చేయలేదు గాని, భవిష్యత్తులో ఆ రాష్ట్ర శాసన సభలో ప్రవేశిస్తే అశ్చర్యపడవలసిన పనిలేదు.

అధికార భాష

అధికారభాష విధానంపై జనసంఘం చేసిన తీర్మానం సరళంగానే వుంది. ఇచ్చికంగానే హిందీభాషాభ్యర్థిని కోరుతున్నారు. ఈ తీర్మానంపై ప్రసంగించిన వారిలో శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఒకరు. పుదుచ్చేరి ఎం. పి. కె. ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ఎవరికైనా రుచిస్తుందని, ఇంగ్లీషును కూడా ఎవరికైనా రుచిస్తుందని వారు కోరుతున్నారు. అయితే ఉత్తర భారతంలో జరుగుతున్న హిందీ వ్యతిరేక ఉద్యమం, దక్షిణాదిని జరుగుతున్న హిందీ వ్యతిరేక ఉద్యమంవల్ల జరుగుతున్న కష్టనష్టాలకు బాధ్యులైన వారు దేశప్రజలకు సంజాయిషీ చెబుతూనే వస్తున్నారు. రెండు ఉద్యమాలూ జాతీయ అక్రమతకు పరస్పర ద్వేషాలకు అవ్యం పోస్తున్నాయి. ఉత్తరాదిని ఇంగ్లీషు (పరాయిభాష)కు వ్యతిరేకంగా పోరుబరిపెట్టగానే దక్షిణాదిని హిందీవ్యతిరేక ఉద్యమం జరగడాన్ని వీరిభావంగా కన్పిస్తున్నది. హిందీ భారతదేశభాష కనుక గౌరవించాలని వీరివాదన. జాతీయ భావం కలగినభాష హిందీ ఒక్కటేనని రాజ్యాంగంలో ప్రజలకు ఉద్బోధం చేయబడినదని హిందీ అధికారభాష చేయాలని వారు కోరుతున్నారు. రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషల్లోను, కేంద్రంలో హిందీలోను పరిపాలన జరగవలసిందే బాగానుంది. హిందీగాని, ఇంగ్లీషుగాని నిర్బంధం చేయకూడదనే సూచన కూడా సమంజసం వుంది. కేంద్ర ఉద్యోగాలో నిరుద్యోగులు పోటీ ప్రాసెస్ పరీక్షలో ఇంగ్లీషు గాని, హిందీగాని నేర్చుకోవాలన్నారు. హిందీ మాతృభాషగాలవారు మరోభాష నేర్చుకోవాలని అధికారభాష తీర్మానంలో కోరారు. కేంద్ర ఎల్లకు సర్వీస్ కమిషన్ పరీక్షలలో పాల్గొనే వారు ప్రాంతీయ భాషలతో పాటు రావడానికి చర్యలు తీసుకోవాలని కోరడం కూడా సమంజసంగా వుంది. అయితేక్కడనే చిక్కు వస్తున్నది. ప్రస్తుతం ఆ పరీక్షలు ఇంగ్లీషు, హిందీలలో నిర్వహిస్తున్నందున, భారతదేశంలో ఇంగ్లీషు మాతృభాషగాలవారు పరీక్షకు వెళ్లే వారు లక్షమంగా వున్నారనుకు హిందీ మాతృభాషగాలవారు లక్షిస్తారని అన్నారు. కనుక పూర్తిగా పరీక్షలు ఇంగ్లీషులో జరుగడానికి హిందీవారు అంగీకరించరు. ఇంగ్లీషు, హిందీ రెండిటిలో పరీక్షలు నిర్వహించడం హిందీ వారికి లాభం. పరీక్షలు భారతీయ భాషలన్నిటిలోను నిర్వహించాలని జనసంఘం కోరడంవల్ల మాము జాలు వావంతో ఉదారంగా వ్యవహరించినట్లు ప్రజలకన్పిస్తుంది. సమస్య నెట్టడానికి ప్రయత్నిస్తే, ప్రజలను వంచించినట్లు కనబడు. పోనేకక, రాష్ట్రసంబంధమైన పరీక్షలు నిర్వహించడానికి హిందీయేతర భారతీయభాషలనుపయోగించడం లేదు. అందువల్ల మరికొంతకాలం ఇంగ్లీషు అనుసంధాన భాషగా వుండాలని దక్షిణాన్యులు కోరిన, హిందీభాషవాదులు ప్రయోజనాలు దెబ్బతినవు. ఈ పరిస్థితి ఎప్పుడు హిందీవాదులకే గుంచిది. జనసంఘం తీర్మానం అందుకు అనుగుణంగానే వుంది.

అధికార భాష తీర్మానంపై ఒక నాగపూర్ పట్టణం మహిళాకార్యకర్త ప్రసంగం ప్రారంభించి. తర్వాత ఇంగ్లీషు, హిందీలలో వూర్తి చేశారు. శ్రీ జి. జి. గనీ ఈ ప్రతినిధి మాతృభాష గుజరాత్. ప్రస్తుతం మరాఠీ ప్రాంతంలో వుంటున్నారు. శ్రీ జి. గనీ చమత్కృతులలో హిందీని మెచ్చుకొన్నారు. తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ వసుదేవన్ (తమిళనాడు) తమిళం, ఇంగ్లీషు, హిందీలో ప్రసంగించారు. కార్యక్రమాల నిర్వహణ పట్టుదల. కార్యకర్తలకు [illegible]

మహిళావిభాగ్

మహాసభకు మహిళలు విశేషంగా హాజరు కావడం విశేషం. మూడవరోజున మహిళా విభాగ్‌కు 5 వేల మందికి పైగా మహిళలు హాజరయ్యారు. వీరంతా కుటుంబ నియంత్రణను వ్యతిరేకించారు. కట్టుబాట్లు మొదలైన వాటిలో జనసంఘం మహిళలు భారతీయ సంప్రదాయాలను, తు. చ. తప్పకుండా ఆచరిస్తున్నారు. అయితే లిప్‌స్టిక్‌కు వేసుకున్నవారు కూడా పలువురు సభలో కూర్చున్నారు. దీనికి వీరి సమాధానం ఏమిటో తెలియదు. మహిళలు అధిక సంఖ్యలో హాజరైనందున ప్రతినిధులుగా ఏదో విషయాన్ని సంభవిస్తుందని ఆశపోలో వున్న ప్రతినిధులు, వలంటీర్లు నిరంతరం అప్రమత్తంగా వున్నారు.

ఇతరులను శంకించడంలో కమ్యూనిస్టులకు, జనసంఘానికి కొన్ని పోలికలున్నాయి. ఇక్కడ నుంచి జయులుదేవ ప్రత్యేక రైలు ఎక్కడానికి వేంద్ర ప్రభుత్వానికి (కైలేశాత్) బాధ్యత అని, ఉద్దేశ పూర్వకంగానే ఆరైలు ఆలస్యంగా వెళ్లటట్టు చేశారని, మహాసభలు భగ్నం చేయాలని కేంద్రం లక్ష్యించిందని పలువురు ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. అలాగే ఒకరోజు బహిరంగ సభలో నిరుత్సాహకరం ఏర్పడినదానికి అంతరాయం కలిగింది. వెంటనే ప్రతినిధులలో సమస్యలు బయలుదేరాయి. కమ్యూనిస్టు, ముస్లింలీగ్ అధిపత్యంలోని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందలు వేయడానికి ఉపక్రమించేలోగానే ఆర్యోర్ ప్రసారం తిరిగి ప్రారంభమైంది.

దేశాభ్యుదయం

దేశాభ్యుదయం, స్వాతంత్ర్యం పరిరక్షణ అనే ప్రధాన కర్తవ్యంగా జనసంఘం భావిస్తున్నది. దేశకోసం ఒక్క బలిదానంచేయడానికి ఉద్దేశ్యపూర్వక లక్షణాలు కార్యకర్తలు ఈ పార్టీలో వున్నారు. అయితేనేమి అనేక కలంలో ఈ పార్టీ దేశ వ్యాప్తంగా జాతీయ పార్టీగా రూపొందుతూ నడిచింది. భారత నాలుగు కోట్ల భారతీయులకు అదర్శమని వీరు భావిస్తారు. ప్రపంచ యుద్ధాలు, యుద్ధాలు నిర్వహించిన సంప్రదాయాలు, పద్ధతులు బలపడిన ముందుకు సాగాలని వీరి ఆకాంక్ష. 19 వ శతాబ్దపు కారల్‌మార్క్స్ తన చరిత్ర ప్రారంభం కావలసిన జనసంఘం అభిప్రాయం.

భారత దేశంలో కమ్యూనిజాన్ని కూకటి వ్రేళ్ళతో పెకలించి వేయాలని జనసంఘం సంకల్పం. బెంగాల్‌లో కమ్యూనిస్టు అధిపత్యాన గల ప్రభుత్వం పతనం కావడం వీరికి ఆనందకరమే. అయితే ప్రభుత్వం రద్దుజరిగిన పద్ధతులను వీరు వ్యతిరేకించారు. కేరళలో త్వరలో జరుగనున్న మునిసిపల్ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ (ఉభయులను) దెబ్బతీయాలనే జనసంఘం కోరుకున్నది. ప్రొఫెసర్ నాథ్ మాటలను బట్టి కమ్యూనిజాన్ని పతనం చేయడానికి అవసరమైతే ఎన్నికల్లో కాంగ్రెసు జనసంఘాలు ఒక ఒప్పందానికి రావచ్చు.

ఇతరులో కమ్యూనిజం వ్యక్తిని కాంగ్రెసు సమర్థన జనసంఘం ఎలా పోట్లాడుతున్నదో, దేశాన్ని పరిపక్వం చేయడానికి సైనికశక్తిని పెంపొందించుకోవాలని, మారణాయుధాలను తయారు చేసుకోవాలని జనసంఘం తన అభిప్రాయాలలో నివరిస్తున్నది.

సమానత, చిత్తశుద్ధి, కార్యదీక్షత్వాలలో జనసంఘాన్ని ఎంతటి ఎస్కారం లేదు. సామాన్య కార్యకర్తలద్వారా పరిపక్వంగా పార్టీ నిర్మాణం జరిగింది. దేశపరిపాలన చేపట్టడానికి అవసరాలలో ఇంత సమర్థంగా పార్టీ తయారు కావడం విశిష్టమైనదే అవుతుంది.

మహాసభకు హాజరైన ప్రతినిధులు అనేక వ్యయప్రయాసలకు వోర్చివచ్చారు. కాంగ్రెసు పార్టీ తనకుగల అధిక వనరులవల్ల విశేషంగా మహాసభలకు ప్రజలను సమీకరించగలుగుతున్నది. జనసంఘంవంటి పార్టీ జాతీయ మహాసభలకు 12 వేలమందిని సమీకరించగలిగినదంటే ఆశ్చర్యకరమైన విషయం.

మహాసభకు హాజరైన జీవోర్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ మంత్రులకు ప్రతినిధులు కరతాళ ధ్వనులతో స్వాగతం చెప్పారు. ఢిల్లీ మేయర్, సెంట్రోపాలిటన్ కౌన్సిలర్ ఎక్స్‌ఆఫీషియో కౌన్సిలర్లు సభకు వచ్చారు. ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ రామ్ ప్రకాష్‌గుప్తా, మధ్యప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ పట్నీచ, ఢిల్లీ సెంట్రోపాలిటన్ కౌన్సిలర్ సోనిక్స్ కౌన్సిలర్ శ్రీ విజయకుమార్ మల్హోత్రా గారలు మహాసభకు రాకపోవడం వల్ల కొంతమంది ప్రతినిధులకు ఆశాభంగం కలిగింది.

ఎంతో దీనదయాళ్ ఉపాధ్యాయ మేధావంతుడు, ప్రొఫెసర్ బలరాజ్ మధోక్, శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి, శ్రీ నానాజీ దేశముఖ్, శ్రీ జగన్నాథరావు జోషి, డాక్టర్ మహావీర్ నాయకత్వాన జనసంఘం దేశాభ్యుదయానికి నూతన చైతన్యంతో భారతీయ సమస్త్యం, భారతీయ పద్ధతులలో ద్యోతనకృషిగా పురోగమించబడడంలో సందేహం లేదు.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ మహాసభలకు నెయ్యిపుండిపోయిగా ప్రతినిధులు వచ్చారు. హైదరాబాదులో లక్షిత భారత జనసంఘం ఉపాధ్యక్షులు శ్రీ జాన్‌పాటి దుర్గయ్యగారు, ఆంధ్ర జనసంఘం సంఘటన కార్యదర్శి శ్రీ గోపాలరావు టాకూర్, ప్రాంత అధ్యక్షులు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ, ప్రదర్శన కార్యదర్శి శ్రీ వి. రామారావు (ప్రభుత్వులు) కలరు.

ఇంతవరకు జరిగిన మహాసభలలో అన్నీ తర్వాత కాలికట్ మహాసభకు అమిత సంఖ్యలో ప్రతినిధులు వచ్చారు. కాలికట్ మహాసభ జయప్రదం కావడానికి కేరళ ప్రతినిధులు పట్టుదల. కార్యకర్తలు [illegible]

దినఫలం

నూతనవ్యవహారాలకు: జనవరి 6 శనివారం— మంచిది. 7 ఆదివారం— ఉదయం 6—42 గంటలవరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. ప్రయాణాలకు: జనవరి 6 శనివారం— తిథి మంచిది. నక్షత్రం సామాన్యం (భ్రామయోగం మంచిదికాదు) 7 ఆదివారం—ఉదయం 6—42 గంటలవరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. ఉదయం 7—15 గంటలవరకు నక్షత్రం సామాన్యం (స్థిరయోగం సామాన్యం) తరువాత మంచిది (వర్జ్యమానయోగం మంచిది) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదిన ఫలం: జనవరి 6— వృత్తి వ్యాపారాల్లో అప్పుడప్పుడు కొద్ది శ్రమ కలిగినా ప్రతిఫలం లభించగలదు. వ్యాపారంలో మీకు ముమ్మరంగా ఉపయోగపడే పరిచయాలు ఏర్పడతాయి. లక్షిత వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలయెత్తవచ్చును. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. అధికారులు కూడా మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. తీర్థయాత్రలు చేస్తారు

రాష్ట్ర వార్తలు

వంట్లీ అక్రాయ్ పన్ను విధించే ఆలోచన

జవుళి సంఘాల సమావేశ విమర్శ

సికింద్రాబాదు : అర్బన్ డెవలప్‌మెంట్ పన్నులను విధించాలని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ స్థాయిలో సంఘం యిటీవల చేసిన సూచనకు ఆంధ్రప్రదేశ్ జవుళి సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జాలారి వీరేశలింగం అంతరంగాన్ని వ్యక్తం చేశారు.

ఈ ఆలోచనను విరమించి, ఆదాయాన్ని పెంచుకొనడానికి ఇతర మార్గాలను అన్వేషించవలసినదిగా కార్పొరేషన్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ భూమి తనఖా బ్యాంకి కొత్త డైరెక్టర్

రాజోలు, రాజోలు భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు తూర్పు గోదావరి జిల్లాకుంచి హైదరాబాద్ కేంద్ర భూమి తనఖా బ్యాంకి డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంలో మిత్రులు, శ్రేయోభిలాషులు విన్న ఆయనకు అభినందనలు తెలియ చేశారు. (స్వ. వి)

ఒంగోలులో రమణమహర్షి జయంతి

ఒంగోలు, : భగవాన్ శ్రీ రమణ మహర్షుల జయంతి మహోత్సవము "జ్ఞానప్రభ" ఆధ్వర్యములో, "జ్ఞానప్రభ" దూరజవాణియందు, శ్రీ రమణ నిలయములో జరిగింది. శ్రీ లక్ష్మీకాంతానందయోగి అధ్యక్షత వహించారు. శ్రీ భీమరాజు నరసింహారావు శ్రీ రమణస్తుతి, శ్రీ దక్షిణామూర్తి స్తోత్రములను పఠించారు. శ్రీ ధారారామనాథ శాస్త్రి స్వాగతంచెప్పారు. శ్రీ కాకాని నరసింహారావు, స్వామి శివశంకరులు, శ్రీ యోగీంద్రులు తమ ప్రసంగములలో శ్రీ రమణ మహర్షుల జీవిత విశేషములను వివరించారు. భీమరాజు నరసింహారావు వందన సమర్పణతో నాటి కార్యక్రమం ముగిసింది.

రెండవ రోజున శ్రీ మద్దులూరి సత్యనారాయణ భవనమునందు భక్తుల సమావేశములో శ్రీ లక్ష్మీకాంతానందయోగీంద్రులు, కాకాని నరసింహారావు, ధారారామనాథ శాస్త్రి శ్రీ రమణ స్తుతులు, భగవద్గీత ప్రశస్త్యములను గూర్చి మాట్లాడారు. మూడవ రోజున శ్రీ శ్రీరాముల శ్రీనివాసరావు గారి భవనమున జరిగిన భక్తుల సమావేశంలో శ్రీ లక్ష్మీకాంతయోగి, కాకాని నరసింహారావుగారు సాధన మార్గముల గురించి వివరంగా వుపన్యసించారు. (స్వ. వి)

రాజోలు తాలూకా వర్తక సంఘం వార్షికోత్సవం

రాజోలు, రాజోలు తాలూకా వర్తక సంఘం తృతీయ వార్షికోత్సవం శ్రీ మంగిన గంగయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీ సుతాపల్లి సుబ్బారావు కార్యదర్శి నివేదిక సమర్పించారు. శ్రీయుతులు నెడునూరి గౌరీపతి రావు, పెచ్చెట్టి సూర్యనారాయణ, వెలిపెంకట రామారావు ప్రసంగించారు.

ఈ క్రింది వారిని నూతన కార్యవర్గంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు:—శ్రీ లక్కింశెట్టి లక్ష్మీ నృసింహమూర్తి, కార్యదర్శి:—శ్రీ సుతాపల్లి సుబ్బారావు, సహాయ కార్యదర్శి—శ్రీ తాళ్ల వెంకట పేర్రాజు, కోశాధికారి:— శ్రీ నారిశెట్టి మిల్లి శ్రీరామమూర్తి, సభ్యులు—శ్రీయుతులు శ్రీ దబాల తాలయ్య నాయుడు, చేగొండి సత్యనారాయణమూర్తి, లక్కింశెట్టి పలపతి రావు, ఆఫీసరి వెంకటేశ్వరరావు, బలభద్ర సూర్యనారాయణమూర్తి, మాలే పుల్లారావు, జాన తాతాచార్యులు, గోకవరపు వెంకట సూర్య నారాయణరావు.

శ్రీ తాళ్ల పేర్రాజు కృతజ్ఞతా వందనము లర్పించారు. (స్వ. వి)

పాచిపెంట పంచాయితీ సమితి ఉపాధ్యక్షుడు

పాచిపెంట, గత నెలలో జరిగిన పాచిపెంట పంచాయితీ సమితి సర్వ సభ్య సమావేశంలో శ్రీ పాకలపాటి వెంకట విజయగోపాలరావు సమితి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు (శ్రీ టి. వి. నరసయ్య అధ్యక్షతన శ్రీ రాజకు సన్మానం చేశారు. పంచాయితీ కార్యదర్శి శ్రీ పి. వి. వి. పిల్లలో అభినందన పత్రాన్ని సమర్పించారు. శ్రీ పాడి సెట్టి వెంకట రామారావు, శ్రీ కె. సూర్యనారాయణ శాస్త్రి, శ్రీ టి. వి. మూర్తి ప్రసంగించారు. శ్రీ పి. వి. చలపతిరావు వందన సమర్పణ చేశారు.

బాపట్ల కోఆపరేటివ్ సేల్ సొసైటి పాలకవర్గం

బాపట్ల, బాపట్ల కోఆపరేటివ్ సేల్ సొసైటి పాలక వర్గానికి ఈ క్రింది వారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు:—శ్రీ పి. వి. వి. సుబ్బారావు, కార్యదర్శి— శ్రీ పిట్టల ఓబయ్య, సహాయ కార్యదర్శి— శ్రీ కె. జోగారావు, డైరెక్టర్లు—శ్రీయుతులు వై. ఎస్. కె. కృష్ణ, కొడవటి వెంకట సుబ్బారావు, యిమ్మడి శివ రామిరెడ్డి, చొప్పకట్ల రామయ్య, కొత్తపల్లి వేద కృష్ణమూర్తి.

తణుకులో నేత్రచికిత్సా శిబిరం

తణుకు, తణుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యమున తుమ్మలపల్లి వారి విశ్రాంతి భవనములో మొదటి నేత్రచికిత్సా శిబిరం ప్రారంభించబడినది. తణుకు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డా: ఎస్. వెంకటసుబ్బయ్య అధ్యక్షతను ఒక బహిరంగసభ జరిగినది. శ్రీ జేవరశెట్టి గంగాధర రామారావు ప్రార్థన చేశారు.

క్యాంపును ప్రారంభించిన జిల్లా సోషల్ ఆఫీసరు శ్రీ వెంకటరెడ్డి తమ ప్రసంగంలో నేత్రచికిత్సలో డాక్టరు రాయలేశ్వరరావు అద్వితీయ ప్రతిభను శ్లాఘించారు. ఈ ఉద్యమానికి జిల్లాలో చేయూత నిచ్చిన ప్రధాన వ్యక్తి జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యంను కొనియాడారు. లయన్ పానుగంటరావు అభినందన లతో సభ ముగిసినది. ఆ రోజు 45 మంది స్త్రీ, పురుషులకు కంటి ఆపరేషన్లు డా: రాయలేశ్వరరావుగారు చేశారు. డా: కృష్ణమాచార్యులు, డా: ఎస్. వి. సుబ్బయ్య, పల్లా అప్పారావు, చిట్టూరి కృష్ణమూర్తి, అజ్జరపు సుబ్బారావు, చిట్టూరి వెంకటేశ్వరరావు, గొల్ల పూడి సూర్యనారాయణ ప్రభృతులు క్యాంపు నిర్వహణకు కృషి చేశారు.

ఎన్. జి. వోల సభ

తణుకు, — జీతము, కరువు భత్యము తిరిగి సరిచేయించి నేటి ధరలకు కనుగుణంగా పెంచవలసినదిగా ఎన్. జి. వో సంఘాధ్యక్షుడు శ్రీ మర్రిపల్లి సుబ్బారావు అధ్యక్షతను కరణాల సత్రంలో జరిగిన బహిరంగ సభలో కోరారు. సభకు ముందు వూరేగింపు జరిగినది. కార్యదర్శి శ్రీ సత్తిరాజు సోమేశ్వరరావు నివేదికను రాష్ట్ర సంఘం పిలుపును వివరించారు. ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు గంగారావు, పోలిశెట్టి రాజు ప్రభృతులు ఉపాధ్యాయుల తరపున మేమూ సోమరాజులు పాలకులుండి కాట్రాల పల్లి సుబ్బారావు పలువురు ప్రముఖుల ఉద్యగుల కోర్కెలను బలపరుస్తూ ప్రసంగించారు. శ్రీ సోమేశ్వరరావు వందనాలతో సభ ముగిసినది.

వేలివెన్నులో కిమ్యూనిస్టు సభ

10వ జిల్లా మిత్రవాద కమ్యూనిస్టు పార్టీ ముఖ్య సభలు తణుకుతాలూకా వేలివెన్ను గ్రామంలో 27వ జరగినవి. జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పుండలపర్తి వెంకట నారాయణ కపర్దీ అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో రాష్ట్రనాయకులు శ్రీ పంకు అప్పారావు, నల్లమిలిగిరి ప్రసిద్ధరావుగార్లు 20 వింధ్య కంగ్రెస్ పాలనను విమర్శిస్తూ ప్రసంగించారు. నూతన సంఘంకు మాజీ శాసన సభ్యుడు శ్రీ పంకు సత్యనారాయణను జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. (స్వ. వి.

మాధవాచార్యులకు గుడివాడలో సన్మానం

గుడివాడ, ఘనసేవా పర్యటన చేసి వచ్చిన సూజీపీడు శ్రీ ధర్మాలప్పారావు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యర్రోజు మాధవాచార్యులను స్థానిక కవిరాజ పిష్టత విభాగ సన్మానించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ తిరువరసేని ప్రసాదరావు అధ్యక్షత వహించారు. డా: టి. వెంకటేశ్వరరావు, శ్రీ మాధవాచార్యులను పలికులకు పరిచయంచేసిన పిదప, సందర్భ తాంబూలములో భద్రపరుశాలువ యిచ్చి సత్కరించారు.

కాటూరి వర్ధంతి

ఆంధ్రసభంద సంస్థ ఆధ్వర్యమున ఆంధ్ర సరంద సంస్కృతస్థితి పాటశాలలో డా: ఆరుసుపల్లి నారాయణరావు అధ్యక్షతను మహకవి కాటూరి వెంకటేశ్వరరావు రేవ వర్ధంతి జరిగింది. కోట పద్మనాభం, విన్నకోట మాధవరావు, కాకాని నరసింహారావు, సి. హెచ్. సీతారామాంజనేయులు, పెద్దింటి రామమూర్తి మొదలగువారు జ్ఞప్తికి తగిన కాటూరి వారి పద్యములను, వారి తన్మయత విశేషములను కొనియాడి ప్రసంగించిరి. శ్రీయుతులు మల్లంపల్లి రామలింగేశ్వరశర్మ, తుమ్మలపల్లి శివరావు, కవిగారిని ప్రశంసిస్తూ వక్తృత్వములను చదివారు. శ్రీ విన్నకోట మాధవరావుగారి అంత్యభిమానులతో సభ ముగిసింది. (స్వ. వి.

జంట్యాల జనార్దనశాస్త్రికి సన్మానం

తణుకు,ప్రముఖవ్యక్తులగువిద్వాన్ శ్రీ జంట్యాల జనార్దన శాస్త్రిగారి తణుకు లయన్సక్లబ్ వారి కోరికలో సన్మానం జరిగింది. సన్మాన సభకు శ్రీ చిట్టూరి సుబ్బారావు గారి అధ్యక్షత వహించారు. శ్రీ శాస్త్రి గారికి తణుకు పురజనులే రు. 5000 — లార్పించు సన్మానపత్రం. శ్రీయుత దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి ప్రముఖులు బహూకరించారు. శ్రీ తెలికి కృష్ణారావు అభినందనములతో సన్మాన సభ ముగిసింది. (స్వ. వి.)

వేటపాలెం సమితి అధికారుల కృషి

వేటపాలెం, వేటపాలెం మండలంలో పిల్లల పథకం క్రింద నెలకొల్పిన, పందిళ్ళపల్లి, కొండయపాలెం, కర్లపాలెం గ్రామములలో పిల్లలకేంద్రములు, (మధ్యాహ్న భోజనశాలలు) గ్రామ పంచాయితీలు నడుపుచున్నవి. ఈ సంవత్సరమున్నూ ఎనిమిదవ తరగతి వరకు 2741 పేద పిల్లలకు మధ్యాహ్న భోజనము అందించుచున్నారు. 1968 జనవరి నుండి వారానికి రెండు గ్రుడ్లు, కూరగాయలు, చిక్కటి పప్పుతో పాటు ఉపాధ్యాయులు పదుగురు 60 మంది 55 పరకు భోజనము ప్రభుత్వ ఉత్తర్వులు రద్దుచేయగల విజయవాడ న్యాయవాదుల సంఘం సంప్రదించింది.



మద్రాసు నగరంలో రౌండ్‌తాణాలో ఈనెల 1 వ తేదీన స్థాపించబడిన మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై విగ్రహం ప్రతిరూపం.

విజయవాడలో అయ్యప్ప దేవాలయం

11 వేల రూపాయల విరాళం ప్రకటన

విజయవాడ, జనవరి 4—కనకదుర్గ వూన్య స్థలంలో కొంతభాగం శ్రీఅయ్యప్ప దేవాలయ నిర్మాణానికి ఉచితంగా ఇప్పించవలసిందిగా శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థాన కమిటీ అధ్యక్షులు శ్రీ పద్మిలులను సుబ్బారావును కోరుతూ ఈ రోజు ఇక్కడ తీర్మానం చేశారు.

అయిదవ శైస్వామి శ్రీ నిరాహారానందజీ సమక్షంలో శ్రీ అయ్యప్ప దేవాలయ ట్రస్టు కమిటీ సమావేశం నెల్లి మోహనరావు గృహంలో జరిగింది.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు శ్రీఅయ్యప్ప దేవాలయ నిర్మాణ ఆవశ్యకతను వివరిస్తూ అందుకు సంబంధించిన విషయాలను వివరించారు.

శ్రీయుతులు అలపాటి రామమూర్తి, నెల్లి నాగేశ్వరరావు, నెల్లి మోహనరావు, నెల్లి నరేంద్రరావు, నెల్లి రాజగోపాలం, దుబ్బపిండి రంగారావు అనే పిచ్చయ్య, కనిగిరి సత్యనారాయణ, ఎస్. సుబ్బారావు శ్రీమతి పెద్ద మాలి జయలక్ష్మి, మరొక భక్తురాలు ఒక్కొక్కరు రు. 1116 లు ఆలయ నిర్మాణానికి విరాళం ప్రకటించారు.

కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్

తాత్కాలిక అధికారి నియామకం

విజయవాడ, జనవరి 3— కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ వ్యవహారాలను 6 నెలలపాటు నిర్వహించటానికి ప్రాంతీయ జాయింటు రిజిస్ట్రారు శ్రీ జి. సూర్యనారాయణను నియమించారు.

శ్రీ సూర్యనారాయణ నిన్నటిరోజు తమ పదవికి చార్జు తీసుకున్నారు.

ది 31—12—67 లో ఫెడరేషన్ నిర్వహిస్తున్న డైరెక్టర్లు బోర్డు పదవీ కాలం అంతమయింది. గత సమావేశంలోనే డైరెక్టర్ల బోర్డును ఎంపిక రద్దుచేయకూడదని సంజాయిషీ కోరుతూ నోటీసు జారీ కావటం, దానికి వైకోర్టు తాత్కాలిక నిలుపుదల ఆజ్ఞలు జారీ చేయటం జరిగింది. తరువాత ఎన్నికలకు తేదీలు నిర్ణయించటం, ఈ కార్యక్రమాన్ని కూడా హైకోర్టు నిలుపుదలచేస్తూ ఉత్తర్వులు జారీ చేయటం జరిగినట్లు తెలుస్తోంది.

ఇప్పుడు డైరెక్టర్ల బోర్డు పదవీకాలం ముగియనుగనే బోర్డు స్థానే ఒక అధికారిని నియమించటం జరిగింది.

పటణ పారిశుధ్యం మున్సిపాలిటీ శ్రద్ధ

విజయవాడ సిటీ కాంగ్రెసు వర్కర్స్ ఫోరం అభ్యర్థన

విజయవాడ, జనవరి 4—విజయవాడ సిటీ కాంగ్రెసు వర్కర్సు ఫోరం ఇక్కడ జరిగిన సమావేశపై పురపాలక సంఘంవారు పట్టణ పారిశుధ్యం విషయంలో మామూలుకన్నా ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణంలో కనీస పారిశుధ్యం కలిగించేలా చేయటానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ తీర్మానించింది.

ఈ సమావేశం శ్రీయుతులు ఎల్. యల్ నరేశం (అధ్యక్షులు), కె. అప్పారావు (కార్యదర్శి), పి. రామయ్య (కోశాధికారి)ల ఆధ్వర్యంలో జరిగింది.

సుమారు 15 మంది కార్యవర్గ సభ్యులూ ఎన్నుకోబడ్డారు.

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు

న్యాయవాదుల సంఘం తీర్మానం

విజయవాడ, జనవరి 4—ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 60 నుండి 55 వరకు తగ్గించిన ప్రభుత్వ ఉత్తర్వులను రద్దుచేయాలని విజయవాడ న్యాయవాదుల సంఘం తీర్మానించింది.

4 వ తరగతి తపాలా ఉద్యోగుల సంఘం

రాజమండ్రి శాఖ వార్షికోత్సవం

రాజమండ్రి, జనవరి 2: అఖిలభారత తపాలాశాఖ పోస్టుమాస్టర్లు— సర్కిల్ నాలుగవ తరగతి సిబ్బంది సంఘం యొక్క రాజమండ్రిశాఖ వార్షిక సమావేశం, నిన్న స్థానిక ఎస్. జి. బి. ఒ భవనంలో సంఘాధ్యక్షులైన శ్రీ సి. వి. కె. రావు అధ్యక్షతను జరిగింది.

తూర్పు గోదావరి మండల సీనియరు పోస్టర్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వి. ఎస్. సోమయాజులు సమావేశాన్ని ప్రారంభిస్తూ యీ తరగతి సిబ్బంది కష్టములూ యిబ్బందులూ తెలుసుకుని అవి తమ ఆదీనంలో వున్నంతవరకూ నివృత్తి చేయడం తమ విధి అని, అందుచేత సంఘం పట్ల తమ ఆదరణ సదా వుంటుందన్నారు.

సభాధ్యక్షులు (శ్రీ సి. వి. కె. రావు, సర్కిల్ శాఖ కార్యదర్శి శ్రీ ముత్యాలు (సికింద్రాబాదు) యీ తరగతి సభ్యుల నిత్య బాధలను వివరించారు.

ఉద్యోగ విరమణ చేయుచున్న పోస్టుమాన్ శ్రీ ఆదినారాయణను సత్కరించారు. కార్యదర్శి శ్రీ ఎస్. రామచంద్రరావు వార్షిక నివేదిక సమర్పించారు.

ఈ క్రింది కార్యవర్గం రానున్న సం. కు ఎన్నికైనారు:

శ్రీ సి. వి. కె. రావు— అధ్యక్షులు, శ్రీ పి. వీరభద్రరావు— ఉపాధ్యక్షులు, శ్రీ కె. సుందరసమారి— కార్యదర్శి, శ్రీ కె. అశీర్వాదం ఉపకార్యదర్శి, శ్రీ వి. గజపతిరావు— శ్రీ కె. బ్రహ్మం— సహాయ కార్యదర్శులు, శ్రీ జి. నాగేశ్వరరావు— కోశాధికారి. (స్వ. వి.)

— — ంః — —

విశాఖలో 8 మంది కార్మికుల అరెస్టు

విశాఖపట్నం, జనవరి 5. : ఆంధ్రలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ నందలి 8 మంది కార్మికులను మలకపురం పోలీసులు డి.ఆర్.పి.సి. 151 సెక్షన్ క్రింద మొన్న సాయంకాలం అరెస్టు చేశారు.

విశాఖపట్నంలో ఎలుగుబంటికోసం నిరుకునిన్న పోయిన కొందరు పనివాళ్ళు చేసుకోవటానికి ప్రయత్నించినందుకు ఈ అరెస్టు చేయడం జరిగింది. మరికొంతమంది కార్మికులను అరెస్టు చేయగలరని తెలుస్తోంది. (స్వ.వి.)

విశాఖపట్నం పేపర్స్ అభ్యర్థన

విశాఖపట్నం, విశాఖపట్నం పేపర్ మిల్లు యాజమాన్యం కార్మికులకు అధ్యక్షులు శ్రీయుతులు కె. మల్లికార్జునరావుగారు అధ్యక్షతను క్రింద తెలుపబడిన పలు సమావేశాలు ఏర్పాటు చేశారు:

(1) పురపాలక వ్యవహారములను చూడుటకును విశాఖపట్నం మునిసిపాలిటీ వద్ద మ. సి. పి. పోలీసుల కార్యదర్శుల చేత నిర్మించిన ప్రణాళికలను కోరటమైనది.

(2) పురపాలక సంఘము వీధి, త్రాగునీరు, ముగి కాలువలు, పారుదల సౌకర్యాలు ఉన్న పరిస్థితులు చూసి కొరకు దాని పరిష్కారములకు ఏర్పాటుచేయబడినది.

(3) పట్టుల భద్రతపరి కార్యక్రమం నెలకు ఒకసారి, నిజాయితీ, అనారోగ్య కలిగి ఇరవై సంవత్సరములలోపల పిల్లలు పనిచేయడం ఏర్పాటుచేయబడినది.

శ్రీయుతులు తోలేటి దక్షిణామూర్తి గారి సంఘము జరుగుతూ వున్నవి చేశారు.

ఆళ్ళగడ్డ హత్య కేసు

[illegible] కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ గ్రామంలో [illegible] మధ్య జరిగిన [illegible] కేసులో [illegible] ఆరుగురు నిందితులు [illegible] ఆరుగురు నిందితులు



ప్రపంచ తమిళ మహాసభల సందర్భంగా బుధవారం నాడు మద్రాసులో ఊరేగింపు : తిలకించటానికి వచ్చిన జనసందోహం.

విజయనగరంలో సంపూర్ణ హర్తాళ్

విజయనగరం, జనవరి 5 : పక్షిణ భారతదేశ రాష్ట్రాలపై హిందీని రుద్దడానికి నిరసనగా విద్యార్థి సంఘాలు, విజయనగరం వాణిజ్య మండలి లు చేసిన పిలుపును పురస్కరించుకొని పట్టణంలో నేడు సంపూర్ణ హర్తాళ్ జరిగింది. అన్ని దుకాణాలను, కాఫీ హోటళ్లను మూసివేశారు.

విజయనగరం మ్యూజియంలో పెద్ద పూలగిచ్చు జరిగింది. భాషయ భాషగా ఇంగ్లీషు వుండాలి. హిందీ విధింపును మేము నిరసిస్తున్నాం అని విద్యార్థులు నినాదాలు చేశారు. హిందీ విధింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం పట్ల ఆంధ్ర ప్రభుత్వం బానిస విధానాన్ని అవలంబిస్తోందని కొందరు విద్యార్థులు పేర్కొన్నారు. (స్వ. వి.)

గుంటూరులో విద్యార్థుల సమ్మె

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 5 : హిందీకి వ్యతిరేకంగా నేడిక్కడ ఆంధ్రక్రైస్తవ కళాశాల, జిల్లాలోని కళాశాల విద్యార్థులు సమ్మె చేశారు. క్రైస్తవ కళాశాల విద్యార్థులు నిరుపధిక సమ్మె ప్రకటించారు. సమ్మె ఉధృతంగా, ప్రశాంతంగా జరిగింది. హిందూకళాశాలకు మిగతా కళాశాలకు సెలవులుయివ్వడంవల్ల వారు సమ్మెలో పాల్గొనలేదు.

విజయవాడలో అధికార భాషాబిల్లుకు నిరసన

ప్రభుత్వ కళాశాలవిద్యార్థుల సమ్మె కొనసాగింపు

విజయవాడ, జనవరి 5 : స్థానిక ఎస్. ఆర్. ఆర్. అండు పి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఈరోజు కూడా (అనగా రెండవ రోజు) అధికార భాషా స్వీకరణ బిల్లుకు నిరసన సమ్మె జరిపారు. కాని ఈరోజు కూడా యితర కళాశాలల విద్యార్థులు సమ్మెలో పాల్గొనలేదు. పరిస్థితి యింతవరకు ప్రశాంతంగానే వుంది.

సభలు-సమావేశాలు

విజయవాడ సెహర్ ఎబోడ్‌లో జరుగుతున్న అవతార్ మెహర్‌బాబా జయంతి సందర్భంలో 6 7, 8, 9, 10 తేదీలలో శ్రీ ఎం. మచ్చి లింగస్వాస్త్రి "ఏడుమందిరాలు", "జీవపరిణామ చక్రం", "పరాత్పరపరబ్రహ్మ స్థితి", "భగవదవస్థాత్రయము", భగవంతుడు అవిర్వచనీయుడు అనే విషయాలపై ప్రసంగిస్తారు.

మద్రాసు మార్కెట్ వెండి ధరలు

మద్రాసు, జనవరి 5:

వెండి కిలోగ్రాం	రు. 520—00
వెండి విల్లరధర 10 గ్రాములు	రు. 5—25
వెండి లోకల్ సిల్వర్ కిలోగ్రాం	రు. 500.00

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము రు. 10.00

నగలబంగారం (22కారెట్లు)

1 గ్రాము రు. 16.00

బంగారం (24 కారెట్లు)

10 గ్రాములు రు. 160.50

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద విల్లరగా 100కిలో గ్రాములు రు. 305.00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాములు రు. 120.00

ఆముదం

100 కిలోగ్రాములు

తిరువత్తూరు రు. 315.00

కొబ్బరినూనె

కొబ్బరినూనె	1. 104.50
	2. 104.00
	3. 104.00

వేరుశనగ పిండి

70 కిలోగ్రాములు బస్తా 37—00

★ మార్కెట్ ధరలు ★

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందచేసిన తి 5—1—68 నాడు ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేసిన వ్యవసాయ పంటల లోకు ధరలు క్వింటాలు అనగా 100 కిలో గ్రాములు లేదా 220పౌండ్ల పౌములు నుంచి, అర్బులు, పన్నులు మినహా (ధరల రూ.లు, పైసలలో).

1. ధాన్యం:—	నంబర్లు	జి. ఇ. బి—24	కిచిడి	పి.కె.కె	మొవ్వ పన్నాలు
	55.00	55.00	55.00	55.00	55.00
	మొలగొలుకులు:	ఆక్కుళ్లు		పన్నాలు	
		46.00			
2. బియ్యం:—	నంబర్లు	జి. ఇ. బి—24	కిచిడి	పి.కె.కె.	మొవ్వపన్నాలు
	86.42	86.42	86.42	86.42	86.42
	మొల గొలుకులు:	ఆక్కుళ్లు		పన్నాలు	
		72.69			

3. నారు:—	1వ రకం	2వ రకం	3వ రకం.
విజయనగరం	91.09	85.74	79.04
ఆముదాలవలస	—	—	—
కలకత్తాలో అస్సాం బాటం		105.83	

4. పేరుశనగ:—	కాయలు	పప్పు.	నూనె
విజయవాడ	93.47	162.50	307.00
నంద్యాల	—	—	—
ఆదోని	—	—	—
కడప	100.00	141.67	—
చిత్తూరు	100.00	145.00	310.00
అనంతపురం	—	—	—
విజయనగరం	105.00	150.66	293.33
ఆముదాలవలస	—	—	—
మచిలీపట్నం	105.00	—	300.00
తెనాలి	—	—	305.00
నరసరావుపేట	95.20	—	—

5. అపరాలు:	కందులు	పెసలు	మినుములు	శనగలు
విజయవాడ	127.00	140.00	125.00	200.00
గుంటూరు	—	—	—	—
రాజమండ్రి	—	—	—	
విజయనగరం	132.00	145.00	131.00	170.00
పార్వతీపురం	132.00	139.00	140.00	—
ఆముదాలవలస	—	—	—	—
ఒంగోలు	—	140.00	137.00	—

6. జీడిపప్పు :	అమెరికన్	ఇండియన్	బద్దలు	సుక్కలు
మోరి	911.11	—	772.72	568.18
నేటిపాలెం	954.54	863.63	709.09	527.09

7. బెల్లం :	1వ రకం	2వ రకం	3వ రకం
అనకాపల్లి	—	—	—
హిందుపురం	200.00	180.00	150.00
చిత్తూరు	164.00	147.50	135.00
తాడేపల్లిగూడెం	165.00	155.00	150.00
తుని	170.00	150.00	135.00

8. పసుపు:—	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	—	—
కడప	—	—

9. పచ్చిమిర్చి:	లావురకం	సన్నరకం
విజయవాడ	25.00	35.00
ఏలూరు	—	40.00

10. నువ్వులు :	ఎర్రవి	నల్లవి
తుని	176.00	162.66

11. చింతపండు:—	హిందూపురం 1వ రకం	2వ రకం	చిత్తూరు	తుని
	410.00	350.00	[illegible]	

12. పొగాకు:(ఉత్తరాదినాటురకం) విజయవాడ 200.00

13. నిమ్మకాయలు :(1000కి)	పెద్దవి	చిన్నవి
విజయవాడ	40.00	25.00
తెనాలి	33.00	25.00
ఏలూరు	—	—
నెల్లూరు	—	—
రాజమండ్రి	—	—

14. ఉల్లిపాయలు :—	బళ్లారి	నాటు	తిరుపూరు
తాడేపల్లిగూడెం	—	—	—
హిందుపురం	35.00	25.00	—
కడప	19.39	—	—

15. బొప్పాయి:	తెల్లవి	పచ్చవి
అనంతపురం	58.50	51.50
నరసరావుపేట	—	51.50

16. నెయ్యి:— గుంటూరు: — ఒంగోలు 870.00

17. మిర్చి:—	జి. 2 1వ రకం	జి. 2 2వ రకం	లావురకం	పచ్చవి 1వరకం	2వరకం
గుంటూరు	—	—	—	—	
కడప	—	—	190.00	—	—
తుని	—	—	—	200.00	170.00

18. కొబ్బరికాయలు:(1000కి	కొత్తవి	పాతవి
విజయవాడ	580.00	500.00
రాజమండ్రి	—	—
పాలకొల్లు	—	

19. పత్తి :—ముంగారి పాలం లక్ష్మీ కాకినాడు పి. 216 ఎస్.
ఆదోని(దూది)
ఆదోని (పత్తి)
పామర్రు (పత్తి
గుంటూరు: (పత్తి

కాశ్మీర్ సమస్య ప్రధాని వివరణ

(1వ పేజీ తరువాయి)

వుంటుందన్న భావంతో విడుదల చేశాము.

జరిగిపోయిన కాలంనాటి పరిస్థితిని తిరగదోడటంవల్ల ఎట్టి ప్రయోజనం లేదని, ప్రస్తుతమున్న పరిస్థితి దృష్టాంతం పరిశీలించి, దీనిప్రాతిపదికపై నెచ్చెలికు పూనుకొనడం సముచితమని శ్రీమతి గాంధి పేర్కొనారు.

విలేఖరి : అయూబ్‌ఖాన్‌కు, మీకు మధ్య శిఖరాగ్ర సభ జరిగాలని అబ్దుల్లా సూచించారా ?

ప్రధానమంత్రి : "లోగడకూడా ఇదే ప్రశ్న అనేకసార్లు ప్రస్తావనకు వచ్చింది. అట్టి సమావేశానికి వ్యతిరేకిని కానని ప్రతి సందర్భంలోనూ నేను చెబుతూ వచ్చాను.

"తాష్కెంట్ ఒప్పందం జరిగినప్పటినుంచి పాకిస్తాన్‌తో సంబంధాలు మెరుగుపరచుకొనాలని భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే వున్నది. 1965 కు పూర్వం వలె రెండు దేశాల మధ్య మామూలు సంబంధాలు నెలకొల్పుకొనడానికి వీలైన అనేక అంశాలు వున్నాయి.

ప్రశ్న : కాశ్మీర్ భారతలో అంతర్భాగమన్న మాత్రం తిరుగులేనట్టేనని, ఈ విషయంలో ఏ దశలోనూ రాజీకి వచ్చే ప్రశ్న లేదని చేసే ప్రజలకు మీరు హామీ ఇవ్వగల స్థితిలో వున్నారా ?

శ్రీమతి గాంధి: "ఈ విషయమై కాశ్మీర్ ప్రజలే నిర్దిష్టమైన వైఖరి తీసుకున్నారని నేను భావిస్తున్నాను. నేను చెప్పదలిచింది కాశ్మీర్ ప్రజల వైఖరే ముఖ్యమైనది. భారత ప్రభుత్వ వైఖరి కూడా అదే.

ప్రశ్న : "స్వయం నిర్ణయాధికారాన్ని కలిగి వుండటం, ప్రజల జన్మహక్కు అని షేక్ అబ్దుల్లా విన్న ప్రకటన గురించి మీరు ఎమని వ్యాఖ్యానిస్తారు ?

ప్రధాని : "ఆ పదాలకు మీరు ఇచ్చే అర్థంపై అది ఆధారపడి వుంటుంది.

షేక్ అబ్దుల్లా పాకిస్తాన్ నిర్బంధంలో వున్న తర్వాత విడుదలైనారని అందుచేత కాశ్మీర్‌తో సహా, దేశంలోని ప్రస్తుత యుద్ధ తత్వ స్థితిని పరిశీలించుకొనడానికి ఆయనకు అవకాశం ఇవ్వాలని శ్రీమతి ఇందిరాగాంధి పలు మార్లు చెప్పారు.

పాకిస్తాన్‌కు ఇరాన్ ఇటీవల సైనిక సామగ్రి సరఫరా చేసిన విషయాన్ని ఒక విలేఖరి ప్రస్తావించగా, పాకిస్తాన్‌కు సైనిక సామగ్రి సరఫరా విషయంలో లోగడ అనేక సార్లు పార్లమెంటులో భారత్ వైఖరిని స్పష్టంచేసి వున్నానని, ఇరాన్ ఈ విధంగా చేయడం సహజంగా తమకు ఆందోళన కలిగిస్తున్నదని ప్రధాన మంత్రి చెప్పారు.

వియత్నాం సమస్య

వియత్నామ్ సమస్యను ప్రస్తావిస్తూ, మొత్తం సమస్యను చర్చావేదిక వద్దకు తీసుకొని రావడానికి మార్గాలను అన్వేషించాలని తాము ఎల్లప్పుడు కోరుతున్నామని, ఉత్తర వియత్నామ్ శాంతి సంభాషణలకు సిద్ధపడుతూ ఇటీవల ప్రకటన చేసినందున ఎదుట పక్షంనుంచి సముచితమైన సమాధానంగా రాగలదని తాము ఆశిస్తున్నామని ప్రధాని అన్నారు.

కంబోడియాలో అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం కార్యక్రమాలను పటిష్టం చేయడాన్ని ప్రస్తావించి, ఆ విషయమై భారత ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నదని తెలిపారు.

పశ్చిమాసియా పరిస్థితి

పశ్చిమాసియా సమస్య గురించి మాట్లాడుతూ, ఇటీవల భద్రతా మండలి ఆమోదించిన తీర్మానాన్ని ప్రస్తావించి సమితి ప్రత్యేక దూత శ్రీ గున్నర్‌జారింగ్ ప్రస్తుతం కృషి సాగిస్తున్న కృషి ద్వారా కొంతవరకైనా సత్ఫలితాలు రాగలవని తాము భావిస్తున్నామన్నారు.

పశ్చిమబెంగాల్ రాజ్యాంగ ప్రతిష్టంభన

పశ్చిమ బెంగాల్‌లో రాజ్యాంగ పరమైన ప్రతిష్టంభనను తొలగించడానికి వీలైన చర్యలు గైకొని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, తగు విధంగా వ్యవహరించేందుకు అనుకూలమైన సమయాన్ని కేంద్రమే నిర్ణయించుకుంటుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

1968 లో ఆర్థిక రంగం పరిస్థితి అంత సహజంగా వుండగలదని భావిస్తున్నామని ఈ ఏడాది క్లిష్టమైనదైనా, అతాళాలు కనిపిస్తున్నవని అన్నారు. 1967 కంటే 1968 లో ఆర్థిక పరిస్థితి మెరుగుపడగలదని తాము భావిస్తున్నామన్నారు.

సైనికపాలన ప్రమాదం లేదు

1వ పేజీ తరువాయి

వారికు అవకాశం ఇవ్వాలని మాత్రమే తాము అన్నామనీ, అయితే వారిని నామినేట్ చేసుకోలా లేక ఎన్నుకోవాలా అన్న విషయాన్ని నిర్ణయించవలసింది కాంగ్రెసు అధ్యక్షులేనని ప్రధాన మంత్రి అన్నారు.

భారతదేశంలో రెండు పార్టీల పద్ధతి ఏర్పడుతుందని రూపొందాలన్న సూచనతో శ్రీమతిగాంధి కీలవించలేకపోయారు.

ఒక దేశంలో పార్టీలు రూపొందేపద్ధతి అమెరికా లేదా బ్రిటన్‌లో కలిగిన పరిణామాలపైనకాక, ఆదేశ పరిస్థితులపై ఆధారపడి ఉంటుందనీ, ప్రస్తుతం మనదేశ పరిస్థితులను బట్టి బహుశా చాలాపార్టీలు అవసరం కావచ్చునని ప్రధానమంత్రి అన్నారు.

"ఇందులో జోక్యం కల్పించుకొనడం ప్రజాస్వామ్యానికి ఎంతవరకు అనుగుణమైనదనం ఆలోచించుకోవాలి. కాంగ్రెసుపార్టీలో జనం చేరడానికి సంబంధించినంతవరకు, దాని విధానాలు, కార్యక్రమాలు నచ్చినవారు దానిలో చేరవచ్చు అని వివరించారు.

కొన్ని రాష్ట్రాలలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న పాత్రనుగూర్చి అడుగగా, "కొన్ని సందర్భాలలో నాకు పూర్తిగా ఆమోదయోగ్యమైన పనులు జరగకపోయినప్పటికీ, మొత్తంమీద కాంగ్రెసుపార్టి సవ్యంగా పని చేస్తున్నదని చెప్పవలసి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ దవర్జన్యకాండకు దిగలేదు అని కూడా అన్నారు. (యు. ఎస్. ఐ)

కాండ్లా ప్రాంతంలో భూకంపాలు

భుజ్ (గుజరాత్) జనవరి 4 : కాండ్లా ప్రాంతంలో ఈ మధ్యాహ్నం మూడుసార్లు భూమి కొద్దిగా కంపించింది.

జనం ఇళ్లు, కార్యాలయాలు, దుకాణాలు విడిచి, బయటికు పరిగెత్తారు. నష్టం సంభవించినట్లు వార్తలు అందలేదు.





Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S Sambhu Prasad Phone Vijayawada 5667 5226.